22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



శుక్రవారం 30-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 186 రూ॥ 6.00



# భద్రత..నైపుణ్యం..పెట్టుబడి : 'ఫోర్త్ సిటీ'

# విజయ సూత్రం!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- పెట్టుబడులకు భరోసాగా నూతన పోలీస్ కమిషనరేట్ ప్రారంభం
- ఏఐ సిటీ, ఫార్మా హబ్‌ల రక్షణ కోసం రంగంలోకి సాంకేతిక పోలీసింగ్
- పరిశ్రమల రాకకు ముందే రక్షణ కవచంగా నిలిచిన ప్రత్యేక కమిషనరేట్
- స్కిల్స్ వర్సిటీ పనుల పరిశీలన.. 'నియుమ్' క్యాంపస్‌కు శంకుస్థాపన
- డిసెంబరు గ్లోబల్ సమిట్‌కు షోకేస్‌గా మారబోతున్న భవిష్యత్ నగరం
- విద్య, ఆధునిక పాలనల మేళవింపుతో తెలంగాణ2 సరికొత్త వికాసం.
- గ్లోబల్ సమిట్‌కు సర్వం సిద్ధం
- అక్టోబర్ 29న ఢిల్లీలో సీఎం కర్టెన్ రైజర్ ఈవెంట్
- పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా మానవ వనరులను తీర్చిదిద్దే వ్యూహం

హైదరాబాద్, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు (అక్టోబర్ 19, 2026) రంగారెడ్డి జిల్లాలోని 'భారత్ ఫ్యూచర్ సిటీ' పరిధిలో సుడిగాలి పర్యటన చేసారు. రాబోయే కాలంలో హైదరాబాద్ నగరానికి ప్రధాన వృద్ధి కారిడార్‌గా మారబోతున్న ఈ ప్రాంతంలో పారిశ్రామిక, విద్యా, మరియు పరిపాలనా వ్యవస్థల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక చర్యలకు ఈ పర్యటన వేదికగా నిలిచింది. ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటైన 'ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్' కార్యాలయ భవన ప్రారంభోత్సవం. ఫ్యూచర్ సిటీ పరిధిలోని 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' సందర్శన, పురోగతిలో ఉన్న పనుల పరిశీలించారు. డిసెంబరు 7 నుండి 9 వరకు నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' సన్నాహక ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. యా చారం మండలం కుర్మిద్ద గ్రామంలో 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్' (ఎన్‌ఐయూఎం) క్యాంపస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## పెట్టుబడులకు భరోసా: ప్రత్యేక పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు

హైదరాబాద్ నగరం ఇక నాలుగో నగరంతో గ్లోబల్ మ్యాప్‌పై మెరవబోతోంది. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ప్రత్యేక పోలీస్ కమిషనరేట్‌ను అందుబాటులోకి తెచ్చింది. కేవలం పరిశ్రమల స్థాపనకే కాకుండా, ఇక్కడ రాబోయే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ', 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్' (ఎన్‌ఐయూఎం) క్యాంపస్‌ల భద్రతను కూడా దలష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. డిసెంబరులో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్‌కు ముందే ఈ కమిషనరేట్ ప్రారంభం కావడం గమనార్హం. ఇది రాబోయే రోజుల్లో రియల్ ఎస్టేట్ మరియు పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడుల వరద పారడానికి పునాది కానుంది. ఫ్యూచర్ సిటీ కేవలం రియల్ ఎస్టేట్ రంగానికే పరిమితం కాకుండా పారిశ్రామిక, వాణిజ్య హబ్‌గా శరవేగంగా విస్తరిస్తోంది. భారీ గ్లోబల్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాలంటే అంతర్జాతీయ స్థాయి శాంతిభద్రతలు అత్యవసరం. అందుకోసమే ప్రభుత్వం ఇక్కడ ప్రత్యేకంగా పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేసింది. శాంతిభద్రతలను పటిష్టం చేయడం ద్వారా అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల్లో, పెట్టుబడిదారుల్లో భరోసా నింపే వ్యూహాత్మక ముందడుగుగా దీనిని విశ్లేషించవచ్చు. హైదరా బాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి (గతంలో రాచకొండ)ల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏర్పాటైన 4వ పోలీస్ కమిషనరేట్ ఇది. సైబరాబాద్ మరియు రాచకొండ పరిమితుల నుంచి కొ న్ని కీలక ప్రాంతాలను విభజించి దీనిని ఏర్పాటు చేశారు. సాధారణంగా నగరాలు విస్తరించి, జ నాభా పెరిగి, నేరాలు ఎక్కువయ్యాక పోలీస్ స్టేషన్ల విభజన జరుగుతుంది. కానీ ఫ్యూచర్ సిటీ విషయంలో ప్రభుత్వం "ప్లానింగ్ లీడ్స్ డెవలప్‌మెంట్" అనే ఆధునిక వ్యూహాన్ని అమలు చేస్తోంది. పరిశ్రమలు రాకముందే, జనాభా పెరగకముందే.. అంతర్జాతీయ స్థాయి భద్రతా ఎకోసిస్టమ్‌ను సిద్ధం చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని 'ఇన్వెస్ట్‌మెంట్ రెడీ' హబ్‌గా మార్చారు. డిసెంబరు 7 నుండి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' జరగబోతోంది. అక్టోబర్ 29న ఢిల్లీలో జరగబోయే కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి గ్లోబల్ కంపెనీల సీఈఓలను కలవనున్నారు. మల్టీనేషనల్ కంపెనీలు (ఎంఎన్‌సీలు) పెట్టుబడులు పెట్టేటప్పుడు ప్రధానంగా చూసేది శాంతిభద్రతలు. ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటు ద్వారా అంతర్జాతీయ సంస్థలకు తెలంగాణలో సురక్షితమైన వ్యాపార వాతావరణం ఉంటుందనే బలమైన సందేశాన్ని పంపినట్లయింది. డిసెంబరు 7 నుండి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' జరగబోతోంది. అక్టోబర్ 29న ఢిల్లీలో జరగబోయే కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి గ్లోబల్ కంపెనీల సీఈఓలను కలవనున్నారు. మల్టీనేషనల్ కంపెనీలు (ఎంఎన్‌సీలు) పెట్టుబడులు పెట్టేటప్పుడు ప్రధానం గా చూసేది శాంతిభద్రతలు. ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటు ద్వారా అంతర్జాతీయ సంస్థలకు తెలంగాణలో సురక్షితమైన వ్యాపార వాతావరణం ఉంటుందనే బలమైన సందేశాన్ని పంపినట్లయింది.

ఈ సరికొత్త కమిషనరేట్ సుమారు 4,337 చదరపు కిలోమీటర్ల సువిశాల పరిధిని కలిగి ఉంది. పరిపాలనా సౌలభ్యం, త్వరితగతిన స్పందించే వీలుగా దీనిని 3 ప్రధాన లా అండ్ ఆర్డర్ డిసిపి జోన్లుగా, ప్రత్యేక ఏసిపి డివిజన్లుగా విభజించారు. వీటిల్లో మొదటిది మహేశ్వరం డీసీపీ జోన్. దీనిపరిధిలో మహేశ్వరం డివిజన్ వుంటుంది. దీనికింద మహేశ్వరం, కందుకూరు మరియు అబ్దుల్లాపూర్‌మెట్ పిఎస్ లుంటాయి. రెండవది ఇబ్రహీంపట్నం డివిజన్. దీని పరిధికిందికి ఇబ్రహీంపట్నం, మంచాల్, యాచారం రూరల్, మరియు మీరాఖాన్‌పేట్ (పూర్వపు గ్రీన్ ఫార్మా సిటీ పిఎస్)పిఎస్.లు వస్తాయి. ఇక మూడవది అమనగల్ డివిజన్ కింద, ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల పోలీస్ స్టేషన్లు వుంటాయి.

రెండవది చేవెళ్ల డీసీపీ జోన్. దీని పరిధిలో చేవెళ్ల, మొయినాబాద్ డివిజన్లు పనిచేస్తాయి. చేవెళ్ల డివిజన్ కింద చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్ పోలీస్ స్టేషన్లు, మొయినాబాద్ డివిజన్ కింద మొ యినాబాద్, అజీజ్ నగర్, మోకిల పోలీస్ స్టేషన్లు పనిచేస్తాయి.

మూడవది షాద్‌నగర్ డీసీపీ జోన్. దీని పరిధిలో షాద్‌నగర్, కొత్తూరు డివిజన్లుంటాయి. షాద్‌నగర్ డివిజన్ కింద షాద్ నగర్, కొందుర్గ్, చౌదరి గూడ పిఎస్లు, కొత్తూరు డివిజన్ కింద కొత్తూరు, నందిగామ, కేశంపేట్, మరియు పెద్దాపూర్ (పూర్వపు శంషాబాద్ రూరల్) పోలీస్ స్టేషన్లు పనిచేస్తాయి.

## ప్రత్యేక విభాగాలు

మహిళల భద్రత కోసం చేవెళ్ల, మహేశ్వరం, షాద్ నగర్ లలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్లు, సైబర్ క్రైమ్ నివారణ విభాగం, ట్రాఫిక్ విభాగాలు మరియు క్రైమ్ కంట్రోల్ కోసం స్పెషల్ ఆపరేటింగ్ టీమ్‌లు (ఎస్‌ఓటీలు) విభాగాలు కూడా ఇక్కడ అదనపు బలంగా మారనున్నాయి.

## మెగాప్రాజెక్టుల భద్రతావసరాలు

ఫ్యూచర్ సిటీ పరిధిలో కేవలం సాధారణ నివాసాలు పెరగడం లేదు, ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మెగా ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ రాబోతోంది. ముఖ్యంగా ఏఐ సిటీ (కత్రిమ మేధస్సు నగరం), గ్రీన్ ఫార్మా సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి మెగా ప్రాజె క్టుల కారణంగా భద్రతా పరంగా సరికొత్త సవాళ్లు ఎదురుకానున్నాయి. వీటి కోసం సాంప్రదా య పోలీసు విధానాలకు భిన్నంగా 'నెక్ట్స్ జనరేషన్ పోలీసింగ్' అవసరమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాబోయే 'ఏఐ సిటీ' లో వందలాది అంతర్జాతీయ సాంకేతిక సంస్థలు తమ గ్లోబల్ డేటా సెంటర్లు, రీసెర్చ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నాయి. ఇక్కడ భౌతిక భద్రత కంటే డేటా చోరీని అరికట్టడం, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ (ఐపీ) ని కాపాడటం, మరియు అత్యంత అధునాతన సైబర్ దాడులను తిప్పికొట్టడం పోలీసు వ్యవస్థకు ప్రధాన సవాలుగా మారుతుంది. అందుకే ఫ్యూచర్ సిటీ పోలీసింగ్‌లో సైబర్ క్రైమ్ విభాగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. మెగా సిటీల మాదిరిగానే నేరాల నియంత్రణకు ఏఐ సిటీ లోని సాంకేతికతను పోలీసులు ఉపయోగించుకోనున్నారు. సీసీటీవీ నెట్‌వర్క్, ముఖ గుర్తింపు సాంకేతికత, మరియు ఏఐ ఆధారిత ప్రిడిక్టివ్ పోలీసింగ్ (నేరం జరగడానికి ముందే అప్రమత్తం చేసే విధానం) ద్వారా శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఫార్మా రంగం మరియు భారీ ఉత్పాదక పరిశ్రమలు ఉన్న చోట కార్మిక సంఘాల స మస్యలు, స్థానిక భూ వివాదాలు, లేదా అంతర్గత భద్రతా లోపాలు పెట్టుబడులపై ప్రభావం చూపుతాయి. వీటికి తోడు పబ్ కల్చర్, అంతర్జాతీయ ప్రయాణీకుల రాకపోకలు పెరిగే కొద్దీ యాంటీ నార్కోటిక్స్ (మాదకద్రవ్యాల నిరోధం) పై కూడా ప్రత్యేక నిఘా అవసరమవుతుంది.

"హైదరాబాద్ ఐటీ రంగానికి సైబరాబాద్ ఎలాగో.. రేపటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు ఇండస్ట్రియల్ విప్లవానికి ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ అలా మారబోతోంది. పరిశ్రమల స్థాపనకు ముందే చేవెళ్ల, మహేశ్వరం, షాద్ నగర్ లలో గట్టి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయ డం ద్వారా తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై తన 'లా అండ్ ఆర్డర్' నిబద్ధతను చాటుకుంటోంది. ఏఐ సిటీ, ఫార్మా హబ్‌ల భద్రత కోసం సాధారణ పోలీసులతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రత్యేక విభాగాలు ఇక్కడ రంగంలోకి దిగుతున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఇన్వెస్టర్లకు అతిపెద్ద ల్యాండ్‌మార్క్ భరోసా కానుంది."

## గ్లోబల్ సమ్మిట్‌కు వేదికగా ఫ్యూచర్ సిటీ

"తెలంగాణను ప్రగతి పథంలో మరో మెట్టు ఎక్కించేందుకు వేదిక సిద్ధమవుతోంది. వచ్చే డిసెంబరులో జరగబోయే 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్-2026' కు సరికొత్తగా రూపుదిద్దుకుంటున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' ఆతిథ్యమివ్వనుంది. 2025 సదస్సు సాధించిన విజయాల (రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడుల అంగీకారాలు) స్ఫూర్తితో... ఈసారి మరింత దూకుడుగా గ్లోబల్ ఇ న్వెస్టర్లను ఆకర్షించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. కేవలం ఐటీ రంగానికే పరిమితం కాకుండా ఏరోస్పేస్, సెమీకండక్టర్లు, ఫార్మా వంటి 14 కీలక రంగాలపై ఈ సదస్సు దలష్టి పెట్టనుంది. ఇప్పటికే టాటా (టీసీఎస్) సంస్థ రూ. 70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను, అమెజాన్ రూ. ఒక లక్ష కోట్లతో డేటా సెంటర్‌ను ఇక్కడ నిర్మిస్తుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో డిసెంబరులో జరగబోయే గ్లోబల్ సమిట్ తెలంగాణ ఆర్థిక రంగానికి గేమ్ ఛేంజర్ కానుంది."

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్- 2026' సదస్సుకు 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రధాన వేదికగా నిలవబోతోంది. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సు, కేవలం ఒక ఈవెంట్ మా త్రమే కాదు.. ప్రపంచ పారిశ్రామిక పటంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపే ఒక సరికొత్త వ్యూహాత్మక అడుగు. గతంలో ఇటువంటి అంతర్జాతీయ సదస్సులు హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా హెచ్‌ఐసీసీ కన్వెన్షన్ సెంటర్ల వంటి మూసి ఉన్న హాల్స్‌లో జరిగేవి. కానీ, ఈసారి ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న 30,000 ఎకరాల గ్రీన్‌ఫీల్డ్ నెట్-జీరో స్మార్ట్ సిటీ అయిన 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని వేదికగా ఎంచుకుంది. "మేము ఏం చేయబోతున్నామో.. క్షేత్రస్థాయిలో చూడండి" అని అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు నేరుగా చూపించడమే ప్రభుత్వ ప్రధాన వ్యూహం. సమిట్ నాటికే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' భవనాలు సిద్ధం కానుండటం గమనార్హం. ఈ గ్లోబల్ సమిట్‌లోనే సింగపూర్ ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రముఖ కన్సల్టెన్సీ 'సుర్బానా జురాంగ్' రూ పొందించిన ఫ్యూచర్ సిటీ సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా విడుదల చేయనున్నారు. రియల్ ఎస్టేట్ మరియు పారిశ్రామిక వర్గాలకు ఇది అత్యంత కీలకమైన పరిణామం. ఈ ప్లాన్ ఆధారంగానే ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సిటీల భౌగోళిక సరిహద్దులు స్పష్టం కానున్నాయి.

సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో దేశవిదేశాల్లో భారీ రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బెంగళూరు, చెన్నైలలో విజయవంతంగా రోడ్‌షోలు పూర్తి కాగా... అక్టోబర్ 29న ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయం గా కర్టెన్-రైజర్ ఈవెంట్ నిర్వహించి అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, టెస్లా, ఫైజర్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల సీఈఓలను ఆహ్వానించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రా న్ని మూడు ఆర్థిక మండలాలుగా (క్యూర్, ప్యూర్, రేర్) విభజించింది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల ఉన్న ప్యూర్ (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధిలోకి ఫ్యూచర్ సిటీ వస్తుంది. ఈ సమిట్ ద్వారా రాబోయే భారీ పెట్టుబడులు గ్రేటర్ హైదరాబాద్ శివార్లలోని యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) పరిధిలోని ప్రాంతాల రూపురేఖలను మార్చనున్నాయి.

## విద్య, పాలన మేళవింపు

"హైదరాబాద్ నగరాన్ని కేవలం ఐటీ కంపెనీల భవనాలతో నింపేయడం కాకుండా, మేధో సంపత్తికి మరియు నైపుణ్యాల శిక్షణకు కేంద్రంగా మార్చాలనే సుదీర్ఘ వ్యూహం 'ఫోర్త్ సిటీ'లో స్పష్టంగా కనిపిస్తోంది. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో ప్రాధాన్యత సంతరించుకున్న వి ద్యా సంస్థలు ఇందుకు ప్రతీకలు. నిరుద్యోగ నిర్మూలనకు ఆయుధంగా మారిన స్కిల్స్ యూనివ ర్సిటీ ఒకవైపు, రేపటి మెట్రో నగరాల అభివృద్ధికి రోడ్‌మ్యాప్ సిద్ధం చేసే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐయూఎం) మరోవైపు ఒకే కారిడార్‌లో కొలువుదీరడం శుభపరిణామం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యను, నగరాల వఅద్ధికి తగ్గట్టుగా పాలనా నైపుణ్యాలను మేళవిస్తూ తెలంగాణ ప్రభుత్వం వేస్తున్న ఈ అడుగులు భవిష్యత్తులో దేశానికే రోల్ మోడల్‌గా నిలవనున్నాయి." సాధారణ యూనివర్సిటీలకు, ఫ్యూచర్ సిటీలో వస్తున్న విద్యా సంస్థలకు చాల తేడా ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏవైతే వస్తున్నాయో (ఉదాహరణకు ఏఐ సిటీ, ఏరో స్పేస్, గ్రీన్ ఫార్మా), వాటికి అవసరమైన నైపుణ్యాలు గల మానవ వనరులను తక్షణమే అం దించేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' కోర్సులను డిజైన్ చేశారు. టాటా, మహీంద్రా వంటి గ్లోబల్ కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వర్సిటీ.. డిగ్రీలు దాటి ఉ ద్యోగ నియామకాలేలక్ష్యంగా పనిచేస్తోంది. భారతదేశంలో పట్టణీకరణ వేగంగా పెరుగుతోంది. హైదరాబాద్ లాంటి మెగా సిటీలను, రేపటి ఫ్యూచర్ సిటీలను సమర్థవంతంగా పాలించాలంటే ఆధునిక అర్బన్ ప్లానర్లు, మేనేజర్లు కావాలి. యాచారంలో రాబోయే ఎన్‌ఐయూఎం క్యాంపస్ అంత ర్జాతీయ స్థాయి నగర పాలన, టౌన్ ప్లానింగ్, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ (సుస్థిరాభివఅద్ధి), మరియు స్మార్ట్ గవర్నెన్స్ అంశాలపై పరిశోధనలు, శిక్షణను అందిస్తుంది. విద్యార్థులు చదువుకుం టూనే పక్కనే ఉన్న ఫ్యూచర్ సిటీ గ్రీన్ స్మార్ట్ ప్లానింగ్‌ను లైవ్‌లో పరిశీలించే అద్భుత అవకాశం ఇక్కడ లభిస్తుంది. ఒకవైపు పారిశ్రామిక హబ్‌లు, మరోవైపు వాటికి రక్షణగా నిలిచే పోలీస్ కమిషనరేట్, ఇంకోవైపు యువతకు శిక్షణ ఇచ్చే స్కిల్స్ యూనివర్సిటీ, మరియు నగరాల భవిష్యత్తును తీర్చిదిద్దే నియుమ్ (ఎన్‌ఐయూఎం) క్యాంపస్.. వీటన్నింటినీ ఒకే భౌగోళిక పరిధిలోకి తేవడం ద్వారా ప్రభుత్వం ఒక బలమైన "ఇన్స్టిట్యూషనల్ ఎకోసిస్టమ్" ను నిర్మిస్తోంది. ఇది రాబోయే 20-30 ఏళ్ల పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థను, ఉపాధి రంగాలను శాసించనుంది.

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, సామాజిక, పరిపాలనా ముఖచిత్రాన్ని మార్చే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న వ్యూహాత్మక చర్యలకు నేటి పరిణామాలు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించాయి. పైన చర్చించిన మూడు ప్రధానాంశాలను సమగ్రంగా పరిశీలిస్తే... శాంతిభద్రతలు, అంతర్జాతీయ పెట్టుబడులు, మరియు విద్యా-పాలనా వసతులు పరస్పరం ఎలా ముడిపడి ఉన్నాయో స్పష్టమవుతుంది."హైదరాబాద్‌కు సైబరాబాద్ ఎలాగో... రేపటి గ్లోబల్ మార్కెట్‌కు 'భారత్ ఫ్యూచర్ సిటీ' అలా నిలవబోతోందనే సంకేతాలు నేటి పరిణామాల ద్వారా స్పష్టంగా వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ఇబ్రహీంపట్నం వేదికగా నూతన పోలీస్ కమిషనరేట్‌ను అందుబాటులోకి తెచ్చి ఇన్వెస్టర్లలో భరోసా నింపడం, మరోవైపు గ్లోబల్ సమిట్ ద్వారా అంతర్జాతీయ దిగ్గజాలను ఆకర్షించడం, వీటన్నింటికీ తోడు స్కిల్స్ యూనివర్సిటీ, నియుమ్ (ఎన్‌ఐయూఎం) సంస్థలతో మానవ వనరులను సిద్ధం చేయడం... ఒకదానికొకటి గొలుసుకట్టుగా అనుసంధానించబడిన వ్యూహాత్మక అడుగులు. గతంలో పాలన అంటే కేవలం మౌలిక వసతుల కల్పనకే పరిమితమయ్యేది. కానీ ప్రస్తుత వికేంద్రీకరణ మరియు నగర శివార్ల ఆర్థిక వృద్ధి నమూనా... విద్య, భద్రత, ఉపాధిని ఒ కే తాటిపైకి తెస్తోంది. రాబోయే గ్లోబల్ సమిట్ నాటికి ఈ 'ఫోర్త్ సిటీ' మరింత స్పష్టమైన రూ పం దాల్చనుంది. ఈ అంతర్జాతీయ ప్రణాళికలు సకాలంలో ఆచరణ రూపం దాల్చితే... రాబో యే రెండు దశాబ్దాల పాటు భారతదేశ పట్టణీకరణ మరియు పారిశ్రామిక వృద్ధి రేటులో తెలంగాణ అగ్రగామిగా నిలవడం ఖాయం."

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY 2004-2026

శుక్రవారం 30-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 186 రూ॥ 6.00

# అధికారుల ఆటలో అరటి పండ్లు మిల్లర్లు!

## అక్రమాలు చేయడమెందుకు.. అధికారులకు లంచాలివ్వడమెందుకు!

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888


- తప్పులు చేసి దొరికి పోవడమెందుకు! • తలవంపులు తెచ్చుకోవడం ఎందుకు?
- మిలర్లు మింగారు.. అధికారులు పంచుకున్నారు!
- మిలర్లు జైలు పాలవుతున్నారు.. అధికారులే దగ్గరుండి అరెస్టులు చేయిస్తున్నారు!
- అధికారులను నమ్ముకొని మిలర్లు నిండా మునిగారు!

- అధికారుల మీద నమ్మకంతో అడ్డు అదుపు లేకుండా అక్రమాలు చేశారు!
- ప్రభుత్వం కళ్ళు గప్పి ధాన్యం అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు!
- ఎల్ల కాలం సంపాదన ఇలాగే ఉంటుందని భ్రమ పడ్డారు!
- టైమ్ చూసి పాలకులు కేసులు నమోదు చేస్తున్నారు!
- సమాజం దృష్టిలో దొంగలనిపించు కున్నారు!
- కేసులతో నేరస్తులయ్యారు! కటకటాలు లెక్కిస్తున్నారు!
- జైలు పాలయ్యి పరువు పోగొట్టుకుంటుంటున్నారు!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## "నేటిధాత్రి" మొదటి నుంచి హెచ్చరిస్తూనే వుంది!

- అధికారులతో కుమ్మక్కు కొంప ముంచుతుందని అనేక సార్లు "నేటిధాత్రి" చెబుతూనే వుంది!
- ఆహార భద్రతా చట్టాలతో మిలర్లు ఆటలొద్దని "నేటిధాత్రి" చెప్పడం జరిగింది!
- ఆహార భద్రత చట్టాలు ఎంత కఠినంగా ఉంటాయో "నేటిధాత్రి" అనేక సార్లు రాసింది!
- "నేటిధాత్రి" సూచనలు పెడ చెవిన పెట్టారు! • మెడ మీదికి తెచ్చుకున్నారు! కేసుల దాక వచ్చారు!

## ఆశకు కూడా హద్దుండాలి.. అక్రమ సంపాదనకు భయముండాలి!

హైదరాబాద్, నేటిధాత్రి:

వ్యాపారం చేసుకునే వారికి సొంత ఆలోచనలు, నిర్ణయాలు వుండాలి. అంతే కాని అదికారుల సహాకారాలు, సలహాలు తీసుకొని చేసే వ్యాపారాలలో అవాంతరాలు అనేక వ్యాపారాల్లోనూ కనిపిస్తుంటాయి. అలాగే మిల్లర్ల విషయంలోనూ అధికారులు సహాకారం వుందని మిల్లర్లు భ్రమపడ్డారు. ఎన్నటికైనా తామే దోషులమౌతాని మిల్లర్లు ఊహించలేదు. పైగా అటు వ్యాపార పరంగానైనా, ఇటు రాజకీయ పరంగానైనా అధికారులు తమ చెప్పు చేతల్లోనే వుంటారని అనుకున్నారు. కాని సమయం వచ్చినప్పుడు అధికారులే తమ జీవితాలను ఆగం చేస్తారని ఊహించలేదు. ఇక్కడ సరిగ్గా అదే జరిగింది. అధికారుల్లో గత పదిహేను సంవత్సరాల కాలం నుంచి అవినీతి యావ ఎక్కువైంది. నీతిగా చేసే వ్యాపారంలో అదికారులకు రూపాయి ముట్టే అవకాశం వుండదు. పైగా తెలంగాణలో గత యాభై ఏళ్లలో ఏనాడు లేనంత సాగు సంపద విరివిగా, విస్తారంగా పెరుగుతూ వచ్చింది. అది తమ మిల్లులకే చేరాలన్న ఆశ కొంత మంది మిల్లర్లలో పెరిగింది. పూర్వం నుంచి మిల్లింగ్ వ్యాపారం చేస్తూ, ఆ రంగంలోనే ఎత్తు పల్లాలు చూసిన అ నుభవం వున్న వాళ్లు, కొత్తగా మరిన్ని మిల్లులు ఏర్పాటు చేసుకున్నారు. మిల్లింగ్ రంగంలో నాయకులుగా మారిపోయారు. ఉమ్మడిరాష్ట్రం నుంచి నాయకులుగా వున్న తెలంగాణ వచ్చిన తర్వాత మరింత బలపడ్డారు. సాగు సంపద విపరీతంగా పెరగడంతో ప్రభుత్వాలకు కూడా మిల్లర్లే గతి అయ్యారు. దాంతో రైతుల నుంచి సేకరించిన దాన్యాన్ని దాచే క్రమంలో మిల్లర్ల మీద ఉదాసీనత కనబర్చారు. అందుకు మిల్లర్లకు అధికారులు సహరిస్తూ వచ్చారు. అ ందుకు ప్రతిఫలం అందుకుంటూ అదికారులు కొంత మంది మిల్లర్లకు సహకరిస్తూ వచ్చారు. దాంతో అటు మిల్లర్లకు ఇటు అదికారులకు మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది ఇద్దరి మధ్య ఆదాయ పంపణీలు కూడా పెరిగాయి. కొంత మంది మిల్లర్లు మరింత బలంగా తయారయ్యారు. అధికారులు కూడా అంతే విధంగా ఎదుగుతూ వచ్చారు. చాల మంది అదికారులు మిల్లర్లు చేస్తున్న అక్రమాలకు అండగా కూడా నిలుస్తూ వచ్చారు. కాని ఏనాటికైనా మిల్లర్ల అక్రమాలు, అవినీతిని బైట పెట్టేందుకు అధికారులే కారణమౌతారని ఊహించుకోలేదు. పెద్దఎత్తున మిల్లర్ల వద్ద ముడుపులు తీసుకున్న అధికారులు తమ చెప్పు చేతల్లో వుంటారని మిల్లర్లు భ్రమ పడ్డారు. ప్రభుత్వం ఏదైనా కఠిన నిర్ణయాలు తీసుకుంటే అధికారులు చేతులెత్తేస్తారు అనుకోలేదు. పైగా అధికారులే అండగా నిలుస్తారని అనుకున్నారు. కాని డామిట్ కథ అడ్డం తిరిగింది అని ఇప్పుడు మధన పడుతున్నారు. నిజానికి తెలంగాణలో ప్రజలకు సన్న బియ్యం పథకం అమలు చేయపోతే మిల్లర్లకు ఈ పరిస్దితి వచ్చేది కాదు. కాని ప్రభుత్వానికి వున్న బకాయిలైనా, షార్టు పాల్ నుంచి ఏదో రకంగా బైట పడేవారు. కాని సన్న బియ్యం పథకం అమలు మిల్లర్లకు కష్టాలు తెచ్చిపెట్టింది. మరో వైపు గత పదేళ్లుగా పండిన విస్తారమైన పంట కరువు మూలంగా కనుమరుగైంది. వచ్చే సీజన్‌లో కూడా పంట వుండే అవకాశాలు కనిపించడం లేదు. ప్రభుత్వానికి నిలువలు తగ్గిపోతే సన్న బియ్యం పథకం ఆగమైపోతుంది. కరువునుఎదుర్కొవాలంటే ప్రభుత్వానికి కూడా నిధులు కొరత ఏర్పడుతుందని అర్ధమౌతోంది. ఇతర రంగాల నుంచి ప్రభుత్వానికి ఆదాయం కనిపించడం లేదు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సివిల్ సప్లైలో పేరుకుపోయిందన్న సంగతి తేలింది. అప్పటి నుంచి మిలర్ల నుంచి పూర్తి స్ధాయి బకాయిలు వసూలు చేసేందుకు ప్రభుత్వం సిద్దమైంది. మిల్లర్ల గొంతులో పచ్చి వెలక్కాయ పడింతన పనైంది. అధికారులు ఆడిన ఆటలో మిల్లర్లు అరటిపండ్లైపోయారు. దొంగలుగా ముద్రలు వేసుకునే దాకా తెచ్చుకున్నారు. నిజానికి ఆది నుంచి నీతి నిజా యితీలతో వ్యాపారం సాగించి వుంటే ఈ పరిస్దితి వచ్చేది కాదు. అధికారులకు ఇచ్చిన లంచాలు సొమ్ము అయినా మిల్లర్ల చేతిలో వుండేది. ఇప్పుడు రెంటికీ చెడిన రేవడిగా మిల్లర్ల పరిస్దితి మారింది. అసలు అక్రమాలు చేయడమెందుకు? అనే ఆలోచన ఏ ఒక్క మిల్లర్ చేయకపోడం విడ్డూరం. చిన్న చిన్న మిల్లర్లు అక్రమాలు సాగించే అవకాశం లేకుండాపో యింది. వాళ్లు అధికారులను ప్రసన్నం చేసుకునే అవసరం రాకుండా పోయింది. ఇక మిగిలిన పెద్ద మిల్లర్లు, మిల్లర్ల వ్యవస్థ నాయకులే మొత్తం సొమ్మును మింగేశారు. అధికారులకు వాటాలు పంచుతూ ప్రజల సొమ్ము తిన్నారు. ప్రభుత్వాన్ని ముంచి కోట్లకు కోట్లు కూడబెట్టుకున్నారు. ఆస్దులు సంపాదించుకున్నారు. విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడ్డారు. ఇటు మిల్లింగ్ వ్యాపారంతోపాటు ఇతర వ్యాపారాల్లోనూ పెట్టుబడులు పెట్టారు. తప్పులు చేసి దొరికిపోయారు. తలవంపులు తెచ్చుకున్నారు. ఇప్పుడు జీవితంవిలువ అర్ధమైతే ఏం లాభం? చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు నానా తంటాలు పడుతున్నారు. మిల్లర్లతో దాదాపు సమానంగా తిన్న అధికారులు దొరలుగానే వున్నారు. కాని అదికారుల మాటలు విని వారికి మూటలు మోసి, ప్రభుత్వాన్ని మోసం చేసి మిల్లర్లు దొంగలయ్యారు. అధికారులను నమ్ముకొని నిండా మునిగిపోయారు. మిల్లింగ్ వ్యవస్థలో వడ్లు సేకరణనుంచి మొదలు, చివరికి బియ్యం ప్రభుత్వానికి అందజేసే దాకా అడుగడుగునా అక్రమాలే కనిపిస్తాయి. అవన్నీమిల్లర్ల జేబుల్లోకే వెళ్తుంటాయి. మిల్లింగ్‌లోనే మిల్లర్లకు రకరకాల లాభాలు వుంటాయి. మిల్లింగ్‌లో ప్రభుత్వం చార్జీలు చెల్లించకపోయినా, ఏ మిల్లర్‌కు రూపాయి అన్యాయం జరగదు. సంపాదనకు కొదువ వుండదు. ఊక దగ్గర నుంచి మొదలు, తౌడు, నూకలు, పరం ఇలా అనేక రకాలుగా మిల్లర్లకు ఆదాయం వుంటుంది. అయినా మిల్లర్లు అత్యాశకు పోయారు. అధికారుల అండ చూసుకొని రెచ్చిపోయారు. పదేళ్లు పాలకులు పట్టించు కోకపోయే సరికి ఎల్ల కాలం వ్యాపారం ఇలాగే సాగుతుందను కున్నారు. అసలు ఆహార భద్రత చట్టాల గురించి మర్చిపోయారు. టైం చూసి పాలకులు కేసులు నమోదు చేస్తున్నారు. కేసులతో మిల్లర్లు నేరస్థులౌ తున్నారు. కటకటాల పాలౌతున్నారు. విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడిన అక్రమ సంపాదన పరులైన మిల్లర్లు జైలు కూడు తినాల్సిన పరిస్థితిని తెచ్చుకున్నారు. అధికారులను నమ్మకొని కొంపలు ముంచుకోవద్దని నేటిధాత్రి దిన పత్రిక కొన్ని పదలు సార్లు మిల్లర్లకు వార్తలలో సూచనలు,సలహాలు ఇచ్చింది. ఆహార భద్రతా చ ట్టాల గురించి అనేక సార్లు వివరించింది .అయినా మిల్లర్లు నేటిధాత్రి సూచనలు పెడ చెవిన పెట్టుకున్నారు. చేజేతులా జీవితాలను నాశనం చేసుకునేదాకా తెచ్చుకున్నారు. మిల్లర్ల ఆశలకు హద్దు లేకుండాపోయింది. అక్రమ సంపాదనలకు హద్దూ బద్దూ లేకుండాపోయింది.కోట్ల కోట్లు సంపాదన అక్రమ మార్గాలలో ఆర్జించేందుకు అలవాటు పడ్డారు. భయం లేకుండా ప్రభుత్వాన్నే మోసం చేస్తూపోయారు. ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నారు. ఇంకా రెచ్చగొట్టే వారి మాటలు నమ్ముతున్నారు. మరింత బురదలో చిక్కుకునే దారులు వెతుక్కుంటున్నారు. అయితే మిల్లర్లు సాగించిన అక్రమాలు ఒకటి కాదు, రెండు కాదు, ఎన్ని మార్గాలు అన్వేషించాలో అన్నీ ఆచరించారు. అధికారుల కనుసన్నల్లో చేయాల్సినంత అవినీతి చేశారు. ని ండా మునిగేదాకా తెచ్చుకున్నారు.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
22ND ANNIVERSARY
వసంతాల ఆక్షరోద్యమం 2004-2026
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 30-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 186 రూ॥ 6.00

# మిల్లర్ల ఆవేదన..

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# అధికారుల అరాచకం

## అవినీతి కోరల్లో కస్టం మిల్లింగ్ వ్యవస్థ?

- సన్న బియ్యం స్కామ్
- లంచాల గొలుసుకట్టు
- తెలంగాణ పౌరసరఫరాల శాఖలో వ్యవస్థీకృత లోపాలు
- మిల్లర్ల ఆవేదన:అధికారుల అరాచకం
- ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల గండి
- నిజాయితీ గల మిల్లర్లు, అధికారుల ఒంటరి పోరాటం
- వ్యవస్థీకృత నేరంగా మారిన వేధింపులు
- లంచాల 'నెట్టు' కట్టిన పౌరసరఫరాల శాఖ
- సాంకేతిక సంస్కరణలే ఏకైక మార్గం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ పౌరసరఫరాల శాఖలో నెలకొన్న క్షేత్రస్థాయి అవినీతి, వేధింపులు మరియు తద్వారా నిజాయితీ గల వ్యాపారులు బలవుతున్నారు. రాష్ట్రంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) మరి యు ధాన్యం సేకరణ ప్రక్రియ చుట్టూ జరుగుతున్న అవినీతి వ్యవహారాలు నిరంతరం వార్తల్లో నిలుస్తున్నాయి. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక రైస్ మిల్లర్ భార్య ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం, ఈ వ్యవస్థలో ఉన్న దారుణమైన ఒత్తిళ్లను మరియు అధికారుల వేధింపులను నిరూపిస్తోంది. జిల్లా స్థాయి పౌరసరఫరా అధికారుల (డీఎస్ఓ, డీఎం,విజిలెన్స్ సిబ్బంది) అవినీతి నెట్‌వర్క్ ఎంత బలంగా వున్నదంటే, మంత్రులు, కమిషనర్ స్థాయిలో తీసుకున్న నిర్ణయాలను కూడా వీరు తుంగలో తొక్కుతున్నారు. అంతేకాదు కోర్టు ఆదేశాలను కూడా బేఖాతర్ చేసే స్థాయికి వీరు చేరుకున్నారంటే, పౌరసరఫరాల శాఖలో జరుగుతున్న అవినీతి ఎంత బలీయంగా నాటుకుపోయిందో అర్థంకాకమాన దు. పౌరసరఫరాల శాఖలో ధాన్యం కేటాయింపుల నుండి మిల్లింగ్ పూర్తయ్యే వరకు అధికారుల మామూళ్ల దందా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లా నడుస్తోంది. మిల్లుల కు ధాన్యం కేటాయించినందుకు గాను ప్రతి బస్తాకు రూ. 2 నుండి రూ. 3 వరకు కొందరు జిల్లా అధికారులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సన్న రకం ధాన్యం కేటాయింపులుఎక్కువగా కావాలంటే బస్తాకు రూ. 5 వరకు డిమాండ్ పెరుగుతుంది. లక్షలాది బస్తాలు దిగే పెద్ద మిల్లుల నుండి అధికారులకు అయాచితంగా లక్షల రూపాయల ఆదాయం సమకూరుతోంది. ఈ లంచాల వ్యవస్థలో నిజాయితీగా వ్యాపారం చేయాలనుకునే మిల్లర్లకు మనుగడ కష్టంగా మారుతోంది.

### భౌతిక తనిఖీల పేరుతో బ్లాక్‌మెయిలింగ్

నిజాయితీగా వ్యాపారం చేసుకునే రైస్ మిల్లర్లను వేధించడానికి అధికారులు ఉపయోగించే అత్యంత క్రూరమైన, అప్రజాస్వామికమైన వ్యూహమిది. అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ, కేవలం మామూళ్లు ఇవ్వలేదనే కక్షతో లేదా లంచాల కోసం లొంగదీసుకోవడానికి "భౌతిక తనిఖీ" అనే ని బంధనను అధికారులు ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు. మిల్లర్లు వాపోతున్న ఈ క్షేత్రస్థాయి దారుణ పరిస్థితి వెనుక ఉన్న అసలు నగ్నసత్యాలు మరియు దీనివల్ల వారు ఎదుర్కొంటున్న నష్టాలను పరిశీలిస్తే హృదయం ద్రవించకమానదు. ఉదాహరణకు ఒక ఆధునిక రైస్ మిల్లులో వేలాది, లక్షలాది ధాన్యం లేదా బియ్యం బస్తాలను పద్ధతి ప్రకారం అమర్చుతారు. నెట్టు కట్టిన బస్తాలను తనిఖీ పేరుతో కిందకు దించడం, మళ్లీ వాటిని యథాస్థానంలో అమర్చడానికి భారీగా హమాలీ కూలీలు అవసరమవుతారు. ఇందుకోసం మిల్లర్లు సొంత జేబు నుండి రూ. 5 నుండి 6 లక్షల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తనిఖీ పూర్తయిన తర్వాత మిల్లులో అన్నీ సక్రమంగానే ఉన్నాయని తేలితే, అధికారులు కేవలం 'ఆల్ క్లియర్' అని చెప్పి వెళ్ళిపోతారు. కానీ, వారి వల్ల మిల్లర్‌కు అయిన ఈ లక్షల రూపాయల నష్టాన్ని భరించడానికి పౌరసరఫరాల శాఖ లో ఎలాంటి నిబంధనా లేదు. లక్షలాది బస్తాలను కదిలించి, తిరిగి అమర్చడానికి 5 నుండి 6 రోజుల సమయం పడుతుంది. ఈ తనిఖీల హడావుడి వల్ల మిల్లులో సాధారణ మిల్లింగ్ ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోతుంది. ప్రభుత్వం విధించిన గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అప్పగించకపోతే మళ్లీ మిల్లర్లకే పెనాల్టీలు పడతాయి. అధికారుల వేధింపుల వల్ల పని ఆగిపోతే, ఆ ఆలస్యానికి కూడా మిల్లర్లనే బాధ్యులను చేస్తారు. ఇది కేవలం భౌతిక తనిఖీ మాత్రమే కాదు, మిల్లర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే బ్లాక్‌మెయిల్ తంత్రం."నువ్వు లంచం ఇవ్వకపోతే.. ప్రతి వారం ఇలాగే తనిఖీలు చేసి నీకు లక్షల్లో నష్టం తెస్తాం. వ్యాపారం ఎలా చేసుకుంటావో చూస్తాం" అనే పరోక్ష హెచ్చరికను అధికారులు ఈ చర్య ద్వారా పంపుతారు. వ్యాపారంలో లాభాల కంటే, అధి కారుల వేధింపుల వల్ల అయ్యే ఈ వృధా ఖర్చులకే భయపడి చాలామంది మిల్లర్లు ఆఖరికి వారి డిమాండ్లకు తలవంచుతున్నారు. దీనికితోడు విజిలెన్స్ లేదా సివిల్ సప్లైస్ అధికారులు మిల్లుల్లో భౌతిక తనిఖీలు చేసినప్పుడు చిన్నపాటి వ్యత్యాసాలు ఉన్నా, వాటిని భారీ కుంభకోణాలుగా చిత్రీకరిస్తామని బెదిరిస్తారు. లంచాలు ఇవ్వని మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెడతామని, ఆర్.ఆర్ (రెవెన్యూ రికవరీ) చట్టం కింద ఆస్తులు జప్తు చేస్తామని బెదిరించడం ద్వారా వారిని తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు. అధికారులు ఆశించిన స్థాయి లో లంచాలు ఇవ్వకపోతే మిల్లు కోడ్ బ్లాక్ చేయడం, సకాలంలో అనుమతులు ఇవ్వకపోవడం వంటి చర్యల ద్వారా నిజాయితీపరులను కూడా బలవంతంగా అవినీతి మార్గంలోకి నెడుతున్నారు.

### దీనికి పరిష్కారం లేదా?

శాస్త్రసాంకేతికత ఇంతగా పెరిగిన ఈ రోజుల్లో కూడా లక్షలాది బస్తాలను మనుషులతో కిందకు దించి లెక్కపెట్టడం అనేది కేవలం వేధింపుల కోసమే. ఇందుకు ప్రభుత్వం కొన్ని పరిష్కారాలను అమలు చేయాలి. మిల్లుల్లో ఉన్న స్టాక్‌ను భౌతికంగా కదపకుండా, కేవలం 3డి స్కానింగ్ లేదా డ్రోన్ టెక్నాలజీ ద్వారా కొన్ని గంటల్లోనే బస్తాల సంఖ్యను ఖచ్చితంగా లెక్కించే సాంకేతికత ప్రస్తుతం అందుబాటులో ఉంది. దీన్ని పౌరసరఫరాల శాఖ ఎందుకు వాడటం లేదనేది పెద్ద ప్రశ్న. తనిఖీల్లో ఎలాంటి తప్పులు దొరకనప్పుడు, ఆ తనిఖీ వల్ల మిల్లర్‌కు అయిన హమాలీ ఖర్చులను సదరు తనిఖీ చేసిన అధికారుల జీతాల నుంచే రికవరీ చేసేలా కఠినమైన చట్టం తేవాలి. అప్పుడేఅధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం మానేస్తారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి, ప్రభుత్వానికి బియ్యం అందిస్తున్న వ్యాపారులను దొంగల్లా చూస్తూ, లంచాల కోసం ఇలా శారీరకంగా, ఆర్థికంగా వేధించడం వ్యవస్థీకఅత నేరం కిందకే వస్తుంది.

### వ్యవస్థీకృత లోపాలు

అవినీతి ఇంత దారుణంగా పెరగడానికి పౌరసరఫరాల శాఖలోని పాలనాపరమైన లోపాలు ప్ర ధాన కారణం. ధాన్యం కేటాయించే అధికారం, మిల్లులను తనిఖీ చేసే అధికారం ఒకే విభాగం లేదా ఒకే స్థాయి అధికారుల చేతుల్లో కేంద్రీకృతమై ఉండటంతో జవాబుదారీతనం లోపించింది. క్షేత్రస్థాయిలో ధాన్యం మాయమైనా లేదా నాణ్యత లేని బియ్యం సరఫరా అవుతున్నా... లంచాలు అందినప్పుడు అధికారులు "అన్నీ సక్రమంగా ఉన్నాయి" అని తప్పుడు నివేదికలు ఇస్తారు. అదే లంచాలు ఇవ్వకపోతే నిబంధనలను కఠినంగా వర్తింపజేస్తూ వేధిస్తారు. కరీంనగర్ ఉదంతంలో జరిగినట్లుగా, వ్యాపారంలో నష్టాలు ఒకవైపు... అధికారుల నుండి వచ్చే క్రిమినల్ కేసుల భయాలు, బెదిరింపులు మరోవైపు మిల్లర్ల కుటుంబాలను తీవ్రమైన మానసిక వేదనకు గురిచేస్తున్నాయి. గౌరవప్రదంగా బతకాలనుకునే కుటుంబాలు, సమాజంలో కేసులు–అరెస్టుల వల్ల వచ్చే అవమానాన్ని తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై సీఐడీ దాడులు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకాలంటే అధికారుల అవినీతిని కూడా సమానంగా అణచివేయాలి. ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్‌లో మానవ ప్రమేయాన్ని పూర్తిగా తగ్గించడం, తనిఖీల బాధ్యతలను థర్డ్ పార్టీ లేదా స్వతంత్ర సంస్థలకు అప్పగించడం ద్వారా మాత్రమే జిల్లా స్థాయి అధికారుల వేధింపులకు అడ్డుకట్ట వేయవచ్చు.

### అవినీతి అధికార్ల స్పందన

ఒకవైపు నిజాయితీ గల మిల్లర్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యల లాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకుంటుంటే, బాధ్యులైన అవినీతి అధికారుల స్పందన అత్యంత అమానవీయంగా, నిర్వే దంగా మరియు బాధ్యతారాహిత్యం గా ఉంటోంది. ఇలాంటి విషాద సంఘటనలు జరిగినప్పుడు అవినీతి అధికారులు తమను తాము కాపాడుకోవడానికి తమ వేధింపుల వల్లే ఆత్మహత్య జరిగిందని తెలిసినప్పటికీ, ఆ నిందను మృతుల పైకే నెట్టేయడానికి ప్రయత్నిస్తారు. సదరు మిల్లర్ వ్యాపారంలో నష్టాలు రావడం వల్లే ఆత్మహత్య చేసుకున్నారు", లేక "వారికి కుటుంబ సమస్యలు ఉన్నాయి" అని ప్రచారం చేస్తారు. తాము చేసిన అక్రమ తనిఖీలను, డిమాండ్ చేసిన లంచాల ప్రస్తావనను పూర్తిగా దాచిపెట్టి, దీనికి పౌరసరఫరాల శాఖకు ఎలాంటి సంబంధం లేదనే కలరింగ్ఇస్తారు. ఒకవేళ మిల్లర్ల అసోసియేషన్ లేదా బాధితుల కుటుంబాలు అధికారుల వేధింపులను నిలదీస్తే... వారు "నిబంధనల" వెనుక దాక్కుంటారు."మేము ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే భౌతిక తనిఖీలు చేశాం. రికార్డులు తనిఖీ చేయడం మా విధి. దీన్ని వేధింపులు అనడం తప్పు" అంటూఒక రకమైన అధికారిక అహంకారాన్ని ప్రదర్శిస్తారు. తాము కేవలం విధి నిర్వహణ మాత్రమే చే శామని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత కక్షలు లేవని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతారు. ఒక మిల్లర్ బలైన వెంటనే, సదరు జిల్లా స్థాయి అధికారి తన లంచాల నెట్‌వర్క్‌ను కాపాడుకోవడానికి తక్షణ చర్యలు చేపడతారు. బాధితుడితో మాట్లాడిన ఫోన్ కాల్స్, వాట్సాప్ చాట్లు, మరియు మధ్యవర్తుల ద్వారా జరిపిన సంభాషణల రికార్డులను డిలీట్ చేయిస్తారు. సదరు మిల్లుకు సంబంధించిన తనిఖీ నివేదికలను ఆఫీస్ రికార్డుల్లో రాత్రికి రాత్రే అనుకూలంగా మార్చేసే ప్రయత్నాలుజరుగుతాయి. ఇలాంటి సంక్షోభ సమయాల్లో క్షేత్రస్థాయి అధికారులు తమ అసోసియేషన్ల అండను వెతుక్కుంటారు. "ఉద్యోగులపై ఒత్తిడి తెస్తే విధులు బహిష్కరిస్తాం" అని పరోక్ష హెచ్చరికలు జారీ చేయిస్తారు. స్థానిక రాజకీయ నాయకుల సాయంతో విచారణలు తమ దాకా రాకుండా, ఒకవేళ వచ్చినా కేవలం బదిలీలతో ముగిసిపోయేలా తెరవెనుక చక్రం తిప్పుతారు.

### కేసు తీవ్రతను తగ్గించే యత్నం

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లోని కింది స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ఒ కే అవినీతి గొలుసుకట్టు ఉండటం వల్ల, ఒకరిని కాపాడటానికి మరొకరు ప్రయత్నిస్తారు. ఉన్నతాధికారుల విచారణ కమిటీలు వచ్చినప్పుడు క్షేత్రస్థాయి వాస్తవాలు బయటకు రాకుండా అంతా ఏకతాటిపై నిలిచి అబద్ధాలు చెప్తారు. అవినీతి అధికారులు తమ స్వార్థం కోసం మిల్లర్లను బలితీసుకున్నప్పుడు వారిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించదు. పైగా, ఆ తప్పును వ్యవస్థ లోపంగానో లేదా బాధితుడి వ్యక్తిగత బలహీనతగానో చిత్రీకరించి, తాము మాత్రం చట్టం నుండి సురక్షితంగా తప్పించుకోవాలనే క్రూరమైన వైఖరినే ప్రదర్శిస్తారు.



### ఉన్నతాధికార్లకు ఫిర్యాదులు

జిల్లా పౌరసరఫరాల అధికారుల వేధింపులు మరియు భౌతిక తనిఖీల పేరిట జరుగుతున్న ఆక స్మిక దాడులపై తెలంగాణ రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రభుత్వం మరియు ఉన్నతాధికారుల దఅష్టికి ఉమ్మడిగా పలుమార్లు ఫిర్యాదులు తీసుకెళ్లింది. నల్గొండ మరియు కరీంనగర్ వంటి ప్రధాన జిల్లాల్లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉమ్మడిగా సమావేశమై నిరసనలు తెలిపారు. నిబంధనల ప్రకారం నడుచుకునే మిల్లర్లను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేయడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. "అన్నీ సక్రమంగా ఉన్నా తనిఖీల పేరిట వేధిస్తే మిల్లులను పూర్తిగా మూసివేస్తాం" అని ప్రభుత్వానికి అల్టిమేటం కూడా ఇచ్చారు. కేవలం లంచాల కోసమే మార్కెట్ లైసెన్స్ ల పునరుద్ధరణను అధికారులు నెలల తరబడి తొక్కిపెడుతున్నారని ఉన్నతాధికారులకు ఇచ్చిన వినతిపత్రాల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి మిల్లర్లకు రావలసిన సీఎంఆర్ మిల్లింగ్ చార్జీల బకాయిలను సకాలంలో విడుదల చేయడం లేదని, దీనివల్ల మిల్లుల నిర్వహణ భారంగా మారిందని పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బస్తాలను కిందకు దించి లెక్కపెట్టే పాతకాలపు భౌతిక తనిఖీ పద్ధతిని మార్చాలని అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. దీనివల్ల మిల్లర్లకు అయ్యే అదనపు హమాలీ ఖర్చులను (రూ. 5 నుండి 6లక్షలు) ప్రభుత్వం భరించాలని లేదా డిజిటల్ స్కానింగ్ పద్ధతులను ప్రవేశపెట్టాలని కోరింది.


పూర్తి వార్త 12వ పేజీలో

నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

శుక్రవారం 30-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 186 రూ॥ 6.00

# మల్లన్న సాగర్ కట్టకు ముప్పు తెస్తారా?

- మేడిగడ్డలా మార్చే కుట్ర జరుగుతోందా?
- రిజర్వాయర్ కట్ట పక్కనే అనధికారిక బ్లాస్టింగులా?
- మేడిగడ్డ మాదిరిగా ఈ ప్రాజెక్టునూ దెబ్బతీయాలనుకుంటున్నారా?
- తిప్పారం వద్ద బ్లాస్టింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన హరీశ్‌రావు

## అనధికారిక బ్లాస్టింగులపై హరీష్‌రావు ఆగ్రహం

## రిజర్వాయర్‌కు 200 మీటర్ల దూరంలోనే పేలుళ్లు?

సిద్దిపేట, నేటిధాత్రి:
మూసీ నది సుందరీకరణకు నీటిని తరలించే పనుల్లో భాగంగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ సమీపంలో చేపడుతున్న బండరాళ్ల బ్లాస్టింగ్‌పై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. పేలుళ్ల వల్ల రిజర్వాయర్ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మల్లన్నసాగర్‌ను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ వెంటనే బ్లాస్టింగ్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**అనుమతులు లేకుండానే పేలుళ్లా?**

మల్లన్నసాగర్ రిజర్వాయర్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో గత రెండు నెలలుగా బ్లాస్టింగ్ పనులు చేపడుతున్నప్పటికీ సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ విషయమై

### బ్లాస్టింగ్ ఆపాలి.. డ్యామ్ భద్రతపై నిపుణులతో తనిఖీలు చేయించాలి

05 లో

ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులను ఫోన్‌లో సంప్రదించగా తమకు సమాచారం లేదని చెప్పినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే పనులు చేస్తున్నారని విమర్శించారు.

# కేటీఆర్‌పై వ్యాఖ్యలు వెనక్కి!

- వ్యక్తిగత దూషణలపై కొండా సురేఖ పశ్చాత్తాపం
- కేటీఆర్, ఆయన కుటుంబాన్ని బాధపెట్టే ఉద్దేశం లేదు

- నిరాధార వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సింది.. గత వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ ఉపసంహరించుకున్నారు. ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేశానని, ఉద్దేశపూర్వకంగా మాట్లాడలేదని వివరణ ఇచ్చారు. కొన్ని నిరాధార వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను బాధపెట్టాలని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించాలని తనకు ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలతో వారు నొచ్చుకుని ఉంటే చింతిస్తున్నానని పేర్కొన్నారు.

- అనిరుధ్‌రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం

# ఏ ఎమ్మెల్యేకూ నిధులివ్వలేం!

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ప్రస్తుతం ఒక్క ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికే కాకుండా, ఏ ఎమ్మెల్యేకూ నిధులు కేటాయించే పరిస్థితి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నిధుల కేటాయింపుపై అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎమ్మెల్యేలందరికీ నిధులు ఇవ్వడం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు.

**క్రమశిక్షణ కమిటీ పరిధిలోకి వ్యవహారం**

నిధులు అడిగిన అనిరుధ్‌రెడ్డి వ్యవహారాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశాలపై కమిటీ తగిన విధంగా వ్యవహరిస్తుందని

06 లో

## రైతు కొడుకు.. రైతునని గర్వంగా చెప్పుకునే రోజులు రావాలి!

- రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి.. పంట నష్టపరిహారం చెల్లించాలి
- కిసాన్ మహారాజా అవార్డుల కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు

05 లో

## పట్టభద్రుల ఓట్ల నమోదుకు ఎంపీ వద్దిరాజు చొరవ

లక్ష్మీదేవిపల్లిలో ఇంటింటికీ తిరిగి ఫారం-18 పూర్తి చేయించిన రవిచంద్ర

లక్ష్మీదేవిపల్లి, నేటిధాత్రి:
నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ

05 లో

## ఏపీ కంటే తెలంగాణలోనే కరువెందుకు?

- తక్కువ వర్షపాతం ఉన్నా ఏపీ నీటిని ఎత్తిపోసుకుంది
- చంద్రబాబు కరువు నిర్వహణను అభినందిస్తున్నా: కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ అక్కడ నీటిని సమర్థంగా వినియోగించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో కరువు పరిస్థితులు లేనప్పుడు తెలంగాణలోనే కరువు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కరువు పరిస్థితులను చంద్రబాబు నాయుడు సమర్థంగా నిర్వహించారని అభినందించారు. ఈ మేరకు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సాగునీరు, కరువు నిర్వహణపై

06 లో

### ప్రజల గొంతు నొక్కడం ఏ రకమైన పబ్లిక్ హియరింగ్?

- మూసీ ప్రాజెక్టు ముసుగులో వేలాది ఎకరాల దోపిడీకి కుట్ర: కేటీఆర్ ఆరోపణ
- కరువులో రైతులు అల్లాడుతుంటే.. మూసీకి 10 టీఎంసీల నీళ్లా?

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ప్రజల గొంతు నొక్కడం ఏ రకమైన పబ్లిక్ హియరింగ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజ్యాంగం గురించి మాట్లాడే

06 లో

## టామ్‌కామ్ పేరుతో టోకరా!

- జర్మనీ ఉద్యోగమని చెప్పి.. మాంసం దుకాణంలో పని!
- 200 మంది నుంచి రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపణ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం

06 లో

## పాలమూరును కరువు జిల్లాగా ప్రకటించాలి!

ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

- రైతుబంధు విడుదల చేయాలి.. కూలీలకు రూ.36 వేల బకాయిలు చెల్లించాలి
- వేపూరు సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధర్నా

మహబూబ్‌నగర్, నేటిధాత్రి:
రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. కరువు మండలాల ప్రకటనలోనూ ప్రభుత్వం వివక్ష చూపుతోందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పూర్తిస్థాయి కరువు ప్రాంతంగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. గురువారం హన్వాడ మండలం

06 లో

## పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ దృష్టి.. రైతుల కోసం కరువు పోరు!

- పర్వతగిరిలో కాంగ్రెస్ నాయకుల చేరికలు.. రాయపర్తి, స్టేషన్ ఘనపూర్‌లో ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై సమీక్షలు
- రాయపర్తిని కరువు మండలంగా ప్రకటించాలని ఎర్రబెల్లి డిమాండ్

06 లో

వరంగల్, నేటిధాత్రి:
ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఒకవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు

# పట్టభద్రుల తీర్పుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి!

- అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి
- ఎమ్మెల్సీ ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలి: పోచంపల్లి

నర్సంపేట, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట, నర్సంపేట గ్రామీణ, ఖానాపురం మండలాల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడితో ఫారం-18 ద్వారా ఓటు నమోదు చేయించాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను గ్రామస్థాయిలో పర్యవేక్షించాలని, ఎవరూ అర్హత ఉన్నప్పటికీ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి మండలంలో బూత్ స్థాయి ఏజెంట్లను అప్రమత్తం చేయాలని, ఓటరు నమోదు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. పట్టభద్రులను కలిసి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. సమావేశంలో ఎన్నికల సన్నాహాలు,

ఓటరు నమోదు, బూత్ స్థాయి ఏర్పాట్లపై చర్చించారు. మాజీ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతికి నాయకులు సంతాపం తెలిపారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో ఏసీబీ మెరుపు దాడులు!

- మెడికల్ స్టోర్స్.. క్యాంటీన్.. పరిపాలనా విభాగంలో తనిఖీలు
- డాక్టర్‌పై లంచాల ఆరోపణలు.. రికార్డులు స్వాధీనం

హైదరాబాద్, నేటిధాత్రి:
నిమ్స్ ఆస్పత్రిలో అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సుమారు పది మంది ఏసీబీ

05 లో

# మల్లన్న సాగర్ కట్టకు ముప్పు తెస్తారా?

- మేడిగడ్డలా మార్చే కుట్ర జరుగుతోందా?
- రిజర్వాయర్ కట్ట పక్కనే అనధికారిక బ్లాస్టింగులా?
- మేడిగడ్డ మాదిరిగా ఈ ప్రాజెక్టునూ దెబ్బతీయాలనుకుంటున్నారా?
- తిప్పారం వద్ద బ్లాస్టింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన హరీశ్‌రావు

## అనధికారిక బ్లాస్టింగులపై హరీష్‌రావు ఆగ్రహం

సిద్దిపేట, నేటిధాత్రి:
మూసీ నది సుందరీకరణకు నీటిని తరలించే పనుల్లో భాగంగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ సమీపంలో చేపడుతున్న బండరాళ్ల బ్లాస్టింగ్‌పై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. పేలుళ్ల వల్ల రిజర్వాయర్ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మల్లన్నసాగర్‌ను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ వెంటనే బ్లాస్టింగ్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

### అనుమతులు లేకుండానే పేలుళ్లా?

మల్లన్నసాగర్ రిజర్వాయర్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో గత రెండు నెలలుగా బ్లాస్టింగ్ పనులు చేపడుతున్నప్పటికీ సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ విషయమై ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులను ఫోన్‌లో సంప్రదించగా తమకు సమాచారం లేదని చెప్పినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే పనులు చేస్తున్నారని విమర్శించారు. సంబంధిత అనుమతులు, భద్రతా నిబంధనల అమలుపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు.

### పేలుళ్లతో ఇళ్లకు నష్టం

బ్లాస్టింగ్ కారణంగా సమీప గ్రామాల్లోని ఇళ్లు దెబ్బతింటున్నాయని గ్రామ సర్పంచి ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. తిప్పారం గ్రామంలో నష్టపోయిన ఇళ్లను పరిశీలించి బాధితులకు పరిహారం అందించాలని, దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో కొత్త ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేలుళ్ల ప్రభావం పై అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని కోరారు.

### రిజర్వాయర్ భద్రతపై నిపుణులతో తనిఖీలు

మల్లన్నసాగర్ ద్వారా 16.23 లక్షల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో నిర్మించిన ప్రాజెక్టు భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదని హరీశ్‌రావు అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టుకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతున్నా రంటూ ఆరోపించారు. బ్లాస్టింగ్ పనులను వెంటనే నిలిపివేయాలని, పేలుళ్ల వల్ల రిజర్వాయర్ కట్టకు ఏమైనా నష్టం జరిగిందా అనే అంశాన్ని నిపుణుల కమిటీతో పరిశీలిం చాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా పనులు చేపట్టినట్లు తేలితే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీపై చర్యలు తీసుకోవా లని, పోలీసులు కేసులు నమోదు చేయాలని కోరారు.

### భూసేకరణ పరిహారంలో వివక్ష ఎందుకు?

మల్లన్నసాగర్ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లింపులోనూ వివక్ష చూపుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. రైతులను బెదిరించి కేవలం రూ.10 లక్షల పరిహారం మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. అసైన్ భూముల రైతులకు ఒక విధంగా, పట్టా భూముల రైతులకు మరో విధంగా పరిహారం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వాయర్ సమీపంలో బ్లాస్టింగ్‌కు సంబంధించిన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, డ్యామ్ కట్టపై ప్రభావం వంటి అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని హరీశ్‌రావు కోరారు.

# రంగశాయిపేటలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

- ప్రజలంతా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

వరంగల్, నేటిధాత్రి:
ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. బుధవారం రంగశాయిపేటలోని కురుమ సంఘం భవనంలో వరంగల్--నర్సంపేట రోడ్డులో ఉన్న న్యూ వరంగల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో, కురుమ సంఘం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ.. రంగశాయిపేట ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన న్యూ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యానికి, శిబిరం నిర్వహణకు సహకరించిన కురుమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి వైద్య శిబిరాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.

### రంగశాయిపేట ప్రజలకు ప్రత్యేక రాయితీలు

న్యూ వరంగల్ హాస్పిటల్ సీఈవో విష్ణు మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీతోపాటు ఇతర ఆరోగ్య బీమా కార్డుల ద్వారా కూడా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రంగశాయిపేట ప్రాంతం నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి బిల్లులు, వైద్య పరీక్షలు, ఫార్మసీ సేవలపై ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ ఉచిత వైద్య శిబిరంలో కురుమ సంఘం గౌరవ అధ్యక్షుడు మండల సీతారాములు, ప్రధాన కార్యదర్శి జినుక రమేష్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ప్రశాంత్, ఆర్థో సర్జన్ డాక్టర్ అయిషా, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ రాంబాబు, శిబిరం నిర్వాహకుడు నాగరాజు, ఇన్‌చార్జి సోహెల్ పాల్గొన్నారు. అలాగే రామాలయం ధర్మకర్త విలాసాగరం శ్రీనివాస్, మేరవాడ శివాలయం ధర్మకర్త పాలకుర్తి సుమన్, జినుక కుమార్ తదితరులు హాజరయ్యారు.

# బాబురావు నూతన గృహప్రవేశానికి హాజరైన కొండేటి శ్రీధర్

శాయంపేట, నేటిధాత్రి:
శాయంపేటలో బీజేపీ సీనియర్ నాయకుడు రామిండ్ల బాబురావు నూతన గృహప్రవేశ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబురావు దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో బాబురావు కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# రైతు కొడుకు.. రైతునని గర్వంగా చెప్పుకునే రోజులు రావాలి!

హైదరాబాద్, నేటిధాత్రి:
రైతు కొడుకు కూడా తాను రైతునని గర్వంగా చెప్పుకునే రోజులు రావాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత తన్నీరు హరీశ్‌రావు ఆకాంక్షించారు. రైతు కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, వ్యవసాయం గౌరవప్రదమైన, లాభసాటి వృత్తిగా మారాలని అన్నారు. శిల్పకళా వేదికలో వైజ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మహారాజా అవార్డుల కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులను అభినందించి ప్రసంగించారు.

### ఉత్తమ రైతులను గుర్తించడం అభినందనీయం

సినీ నటులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖులను సత్కరించే కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతుంటాయని, రైతులను గుర్తించి గౌరవించే సంస్థలు మాత్రం తక్కువగా ఉన్నాయని హరీశ్‌రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని
త్తమ రైతులను గుర్తించి సన్మానించాలనే సంకల్పంతో ఇంతటి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అవార్డులు అందుకుంటున్న రైతులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.
రైతు లేనిదే రాజ్యం లేదని, కోట్లాది ప్రజలకు ఆహారం అందించేందుకు రైతులు ఎండనక, వాననక, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రైతులను గౌరవించడం అంటే దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని గౌరవించడమేనని అన్నారు.

### రైతుల అనుభవాలే ఇతరులకు ఆదర్శం

ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అద్భుతమైన దిగుబడులు సాధిస్తున్న రైతులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని హరీశ్‌రావు చెప్పారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించిన పద్ధతుల కంటే తమ పక్క గ్రామంలోని రైతవిజయాన్ని చూసి ఇతర రైతులు త్వరగా నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఉత్తమ రైతులను గుర్తించి గౌరవించడంతోపాటు వారి అనుభవాలను ఇతర రైతులకు తెలియజేయాలని సూచించారు.
తన ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తర్వాత చెరువులు, చెక్‌డ్యామ్‌లలో నీటి లభ్యత పెరగడంతో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులకు సూచించినట్లు తెలిపారు. తొలుత కొందరు రైతులు సందేహించినా, ముందుకొచ్చిన రైతులు సాగు చేసి ఫలితాలు సాధించడంతో ఇప్పుడు ఇతర రైతులు కూడా ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారని వివరించారు. కొన్నిచోట్ల మొక్కలకు

డిమాండ్ పెరిగిందని చెప్పారు.

### రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, నీటి కొరత, పంటలు ఎండిపోయే పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు ధైర్యం చెప్పాలని హరీశ్‌రావు అన్నారు. సమస్యలతో ప్రజలను భయపెట్టడం కాకుండా, పరిష్కార మార్గాలను చూపించి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. పంట నష్టాలను ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుంది? పంట నష్టపరిహారం, ఎక్స్‌గ్రేషియా ఎలా అందిస్తుంది? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

### రైతుబంధు, రైతుబీమాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్నలు

కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. రైతుబంధు చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని, రైతుబీమా అమలుపై రైతుల్లో ఆందోళనలు ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తు సరఫరా కొనసాగడం లేదని, కొన్ని ప్రాంతాల్లో ఆరేడు గంటలకే పరిమితమవుతోందని ఆరోపించారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాల్సిందిపోయి ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి, వారికి అండగా నిలవాలని కోరారు.

### రైతు బిడ్డ వ్యవసాయం చేస్తానని గర్వపడాలి

డాక్టర్ కొడుకు డాక్టర్‌గా, న్యాయవాది కొడుకు న్యాయవాదిగా, రాజకీయ నాయకుడి కొడుకు రాజకీయ నాయకుడిగా ఎదగాలని కోరుకుంటున్నారని, కానీ రైతు కొడుకు మాత్రం రైతు కావాలని కోరుకోలేని పరిస్థితి ఉందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలని, రైతు తన బిడ్డను చూసి నువ్వు కూడా రైతు కావాలని గర్వంగా చెప్పుకునే రోజులు రావాలని ఆకాంక్షించారు.
వ్యవసాయం లాభసాటిగా మారి, రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించినప్పుడే వ్యవసాయ రంగానికి సమాజంలో తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. రైతులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, కష్టాలు శాశ్వతం కావని, మంచి రోజులు తప్పకుండా వస్తాయని పేర్కొన్నారు.
కిసాన్ మహారాజా అవార్డులు అందుకున్న రైతులందరికీ హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. వారి వ్యవసాయ విజయాలు మరింతమందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుపై బీజేపీ నాయకుల దిశానిర్దేశం

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

ఎనుమాముల, నేటిధాత్రి:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఎనుమాముల మండల అధ్యక్షుడు బుద్దె శ్రీనివాస్ అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఎనుమాముల మండలానికి చెందిన 2, 3, 14, 43 డివిజన్ల పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.
సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రాష్ట్ర కో-కన్వీనర్ వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డివిజన్ల వారీగా పట్టభద్రులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. నమోదు అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానంపై వివరించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో బాధ్యతలు కేటాయించుకొని, దరఖాస్తులు, ధ్రువపత్రాలను పరిశీలిస్తూ నమోదు ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన పట్టభద్రులు ఎవరూ ఓటరు నమోదుకు దూరం కాకుండా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బన్న ప్రభాకర్, బాకం హరిశంకర్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ రాజు, ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కన్వీనర్ రత్నం సతీష్ షా, కో-కన్వీనర్ బైరి మురళీకృష్ణ, మండల కన్వీనర్ దండు చక్రపాణి, సీనియర్ నాయకుడు జన్ను ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో ఏసీబీ మెరుపు దాడులు!

- మెడికల్ స్టోర్స్.. క్యాంటీన్.. పరిపాలనా విభాగంలో తనిఖీలు
- డాక్టర్‌పై లంచాల ఆరోపణలు.. రికార్డులు స్వాధీనం

హైదరాబాద్, నేటిధాత్రి:
నిమ్స్ ఆస్పత్రిలో అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సుమారు పది మంది ఏసీబీ అధికారులు బృందాలుగా విడిపోయి ఆస్పత్రిలోని పలు విభాగాల్లో సోదాలు చేపట్టారు. మెడికల్ స్టోర్స్, క్యాంటీన్, సర్జికల్ స్టోర్‌తో పాటు పరిపాలనా విభాగంలోని రికార్డులను పరిశీలించారు. తనిఖీల అనంతరం కొన్ని కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

### లంచాల ఆరోపణలపై విచారణ

నిమ్స్‌కు చెందిన డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌పై మెడికల్ స్టోర్స్, క్యాంటీన్ వ్యవహారాలకు సంబంధించి లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వచ్చినట్లు సమాచారం. క్యాంటీన్ ద్వారా నెలకు సుమారు రూ.50 లక్షల వరకు ముడుపులు చేతులు మారుతున్నాయనే ఆరోపణలపైనా ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

### ఏకకాలంలో పలు విభాగాల్లో తనిఖీలు

నిమ్స్ క్యాంటీన్‌లో ఏసీబీ బృందం తనిఖీలు నిర్వహించగా, సర్జికల్ స్టోర్‌లో మందులు, వైద్య పరికరాల నిల్వలను నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల బృందం పరిశీలించింది. ఆస్పత్రి పరిపాలనా విభాగంలోని రికార్డులను మరో బృందం తనిఖీ చేసింది. ఏసీబీతో పాటు ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగాల అధికారులు కూడా తనిఖీల్లో పాల్గొన్నట్లు సమాచారం.

**కీలక అధికారుల పాత్రపైనా ఆరా**: మెడికల్, సర్జికల్ స్టోర్స్, క్యాంటీన్ వ్యవహారాల్లో కీలక స్థానాల్లో ఉన్న కొందరు అధికారులకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలపై కూడా ఏసీబీ విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. రికార్డుల పరిశీలన,నిల్వల తనిఖీల ఆధారంగా అధికారులు తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే, ఆరోపణలకు సంబంధించి ఏసీబీ అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# పట్టభద్రుల ఓట్ల నమోదుకు ఎంపీ వద్దిరాజు చొరవ

## లక్ష్మీదేవిపల్లిలో ఇంటింటికీ తిరిగి ఫారం-18 పూర్తి చేయించిన రవిచంద్ర

లక్ష్మీదేవిపల్లి, నేటిధాత్రి:
నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పట్టభద్రుల ఓట్ల నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం స్టేజీ వద్ద గురువారం ఇంటింటికీ తిరిగి పట్టభద్రులను కలిసి ఓట్లు నమోదు చేయించారు.
పట్టభద్రులైన గృహిణులను కలిసి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారం-18ను పూర్తి చేయించి, ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకునేలా సహకరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వరరావు, భద్రు, బాలు, శ్రీను, రమేష్, గోపాల్, రాము, కన్నీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.. నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.. నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ

వర్ధన్నపేట, నేటిధాత్రి:
విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఎన్నారై మార్త రాజు-వేద (జిల్) దంపతులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పిరంగిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థులకు తమ సొంత నిధులతో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు.
మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ మార్త సారంగపాణి-లక్ష్మి దంపతుల కుమారుడు, కోడలైన మార్త రాజు-వేద విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ సహాయం అందించారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు వారి దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన దంపతులు త్వరలోనే నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గుండా రాజు-రవళి దంపతులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.రవీందర్, ఉపాధ్యాయులు బ్యాల బ్యాట్రీస్,

డి.రాజకుమారి, ఎం.అనిత, ఎండీ రహీం, టి.శ్రీనివాస్, జి.సురేష్, జి.సుమన్, మున్సిపల్ కౌన్సిలర్ తిరుపతి సురేష్, నాయకులు కోదాటి దేవేందర్‌రావు, పూజారి రఘు, సిలివేరు శ్రీధర్ యాదవ్, బక్కతట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ దృష్టి..
# రైతుల కోసం కరువు పోరు!

వరంగల్, నేటిధాత్రి:
ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఒకవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు సమీక్షలు నిర్వహిస్తుండగా, మరోవైపు రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇదే సమయంలో పర్వతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

## గులాబీ గూటికి కాంగ్రెస్ నాయకులు

పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ వైస్ ఎంపీపీ జూలపెల్లి గంగాధర్‌రావు, స్వతంత్ర సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసిన సింగారపు రమేష్, సీనియర్ నాయకులు జూలపెల్లి సురేందర్‌రావు, జూలపెల్లి సోమేశ్వర్‌రావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కాంటెం సుధాకర్, మైనార్టీ నాయకురాలు షేక్ సుల్తానా, మాజీ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్, ఎండీ గౌస్‌పాషా, చింతకుంట్ల రంజిత్, చిరుకొండ వీరస్వామి, ముదిదేన దేవేందర్, కొలుగూరి సంతోష్‌రావు, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, బొట్ల అనిల్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు, అరూరి రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. రైతుల సంక్షేమం, విద్యుత్తు సరఫరా విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు నమ్మకం ఉందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్‌గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్లు బోయినపల్లి యుగంధర్‌రావు, పుట్టపురం ఏకాంతం గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, చీమల భిక్షపతి, మాడుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

రానున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ నాయకులు ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, గ్రామ పార్టీ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి పాల్గొని నమోదు ప్రక్రియ పురోగతిపై చర్చించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలని, గ్రామాల వారీగా పట్టభద్రులను గుర్తించి అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, అర్హులైన వారందరికీ సహకరించాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నవంబరు 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## స్టేషన్ ఘనపూర్, జాఫర్‌గఢ్‌లో సమీక్ష

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేశారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి నాగుర్ల వెంకన్న, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

స్టేషన్ ఘనపూర్, జాఫర్‌గఢ్ మండలాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని ఎర్రబెల్లి సూచించారు. గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేసి, ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని కోరారు. పట్టభద్రుల భాగస్వామ్యం పెరిగేలా ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

## రాయపర్తిని కరువు మండలంగా ప్రకటించాలి

రాయపర్తి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో రాయపర్తికి చోటు కల్పించకపోవడంతో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయపర్తితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హమైన మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని కోరుతూ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.

అనంతరం బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కరువు ప్రభావంతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని, పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు

పార్టీలో చేరికలు, పట్టభద్రుల ఓటరు నమోదు, రైతు సమస్యలపై ఆందోళనలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ తన కార్యక్రమాలను విస్తృతం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవడంపై నాయకత్వం దృష్టి సారించింది.

# ప్రజల గొంతు నొక్కడం ఏ రకమైన పబ్లిక్ హియరింగ్?

- మూసీ ప్రాజెక్టు ముసుగులో వేలాది ఎకరాల దోపిడీకి కుట్ర: కేటీఆర్ ఆరోపణ
- కరువులో రైతులు అల్లాడుతుంటే.. మూసీకి 10 టీఎంసీల నీళ్లా?

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ప్రజల గొంతు నొక్కడం ఏ రకమైన పబ్లిక్ హియరింగ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజ్యాంగం గురించి మాట్లాడే రాహుల్‌గాంధీ.. కాంగ్రెస్ పాలిత తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను గమనించడం లేదా అని నిలదీశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

## మూసీ ప్రాజెక్టు పేరుతో భారీ దోపిడీ?

మూసీ సుందరీకరణ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. అధికారుల నుంచి తమకు అందుతున్న సమాచారం ప్రకారం.. ఈ ప్రాజెక్టు ముసుగులో వేలాది ఎకరాల భూముల వ్యవహారంలో భారీ అక్రమాలకు అవకాశం ఉందని విమర్శించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించకుండా అడ్డంకులు సృష్టిస్తూ, పబ్లిక్ హియరింగ్‌ను తూతూమంత్రంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టబోదని స్పష్టం చేశారు.

## కరువును పక్కనపెట్టి సుందరీకరణా?

రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. పంటలు ఎండిపోతున్నాయని, పశువులకు పశుగ్రాసం, ప్రజలకు తాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. రైతుల సమస్యలకు పరిష్కారం చూపకుండా సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.

## మల్లన్నసాగర్ నీటిని మూసీకి తరలిస్తారా?

సాగునీరు, తాగునీటి అవసరాలు తీరని పరిస్థితుల్లో మల్లన్నసాగర్ నుంచి 10 టీఎంసీల నీటిని తీసుకొచ్చి మూసీ సుందరీకరణకు వినియోగిస్తామనడం సరికాదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో రైతులు నీటి కోసం ఎదురుచూస్తుంటే, హైదరాబాద్ ప్రజలు తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు ఎలా తీసుకుంటుందని నిలదీశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చిన తర్వాతే ఇతర ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## రాహుల్‌గాంధీకి ప్రాధాన్యాలపై ప్రశ్నలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రియల్ ఎస్టేట్ వ్యవహారాలపైనే ఆసక్తి ఉందంటూ కేటీఆర్ విమర్శించారు. మూసీ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలు ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించాలని కోరారు.

ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకంగా జరగాలని, స్థానిక ప్రజలకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశం కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టు ప్రతిపాదనలు, నీటి వినియోగం, భూసేకరణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అన్నారు.

# పాలమూరును కరువు జిల్లాగా ప్రకటించాలి!

మహబూబ్‌నగర్, నేటిధాత్రి:
రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. కరువు మండలాల ప్రకటనలోనూ ప్రభుత్వం వివక్ష చూపుతోందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పూర్తిస్థాయి కరువు ప్రాంతంగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. గురువారం హన్వాడ మండలం లింగన్నపల్లి గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన ఆయన.. రైతులతో కలిసి వేపూరు 33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు.

## ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఏ మండలంలోనూ పంటలు ఆశించిన స్థాయిలో చేతికి రాలేదని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పత్తి దిగుబడులు సైతం తగ్గిపోయాయని పేర్కొన్నారు. కొన్ని మండలాలనే కరువు ప్రాంతాలుగా ప్రకటించి, మిగతా వాటిని మినహాయించడం సరికాదన్నారు. పంటలు ఎండిపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. యాసంగి పంటకు సంబంధించిన రైతుబంధు సాయాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు.

## కూలీలకు రూ.36 వేల హామీ అమలు చేయాలి

వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇస్తామన్న హామీని అమలు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మూడేళ్లకు సంబంధించిన రూ.36 వేల మొత్తాన్ని వెంటనే విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని కోరారు. ఉపాధి లేకపోతే కూలీలు బతుకుదెరువు కోసం బొంబాయి, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నీటిని వినియోగించాలి

కృష్ణా నదికి భారీ వరదలు వచ్చినప్పటికీ పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని సమర్థంగా వినియోగించుకోవడం లేదని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. గత ప్రభుత్వం 60 టీఎంసీల నీటి నిల్వకు సరిపడా రిజర్వాయర్లు నిర్మించిందని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి ఉంటే కరువు తీవ్రతను తగ్గించే అవకాశం ఉండేదని అన్నారు. అనంతరం రైతులతో కలిసి వేపూరు 33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కరుణాకర్‌గౌడ్, నరేందర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే మద్యం మత్తులో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్

- డ్యూటీలో నిత్యం మద్యంమత్తుతోనే పిట్టల రాజు.
- అజాగ్రత్తగా డ్యూటీ చేస్తే ప్రజల ప్రాణాలు కాపాడేదెవరు
- మద్యం తాగుతూ డ్యూటీ చేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలి: మండల ప్రజల డిమాండ్
- మంగళవారి పేట సబ్ స్టేషన్ వద్ద మద్యం సేవిస్తూ నేటిధాత్రి ప్రతినిధి కంటపడ్డ లైన్ ఇన్స్పెక్టర్

నర్సంపేట, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళవారిపేట విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద అదే మండలానికి చెందిన విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ పట్టపగలే మద్యం సేవిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులను దుర్వినియోగం చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఖానాపురం మండలానికి చెందిన విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పిట్టల రాజు తను నిర్వర్తించే విధుల పట్ల అశ్రద్ధగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. తను చేసే ఉద్యోగ నిర్వహణ కంటే మద్యానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ విద్యుత్ శాఖకే చెడ్డ పేరు తెస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. విద్యుత్తు అంతరాయం పట్ల సమాచారం తెలుసుకునేందుకు సబ్‌స్టేషన్ వద్దకు వెళ్లిన రైతులకు విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పిట్టల రాజు మద్యం సేవిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని పలువురు ఆరోపించారు. ఖానాపురం మండలం నాజీతండాకు చెందిన భూక్య మంగమ్మ విద్యుత్ షాక్ తో మరణించి వారం రోజులు గడవక ముందే లైన్ ఇన్స్పెక్టర్ పిట్టల రాజు సబ్ స్టేషన్ లోనే మద్యం సేవిస్తూ ఉండడం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఎంత మేరకు ఉందనేది ప్రత్యక్షం కనబడుతున్నది.

## డ్యూటీలో నిత్యం మద్యంతోనే పిట్టల రాజు.

ఖానాపురం మండలంలో విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న పిట్టల రాజు నిత్యం మద్యం తాగుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆయన డ్యూటీ కంటే మద్యానికే ఎక్కువ ప్రిఫరెన్స్ ఇస్తారని పలువురు తెలుపుతున్నారు.

## అజాగ్రత్తగా డ్యూటీ చేస్తే ప్రజల ప్రాణాలు కాపాడేదెవరు

విద్యుత్ సరఫరా పట్ల నిత్యం సేవలందించాల్సిన లైన్ ఇన్స్పెక్టర్ సబ్ స్టేషన్ లోనే మద్యం సేవిస్తూ అజాగ్రత్తగా ఉంటే ప్రజలను కాపాడేదెవరని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మంగళవారిపేట సబ్ స్టేషన్ వద్ద మద్యం సేవిస్తూ కంటపడ్డ లైన్ ఇన్స్పెక్టర్

ఖానాపురం మండలంలోని మంగళవారి పేట గ్రామంలో గల విద్యుత్ స్టేషన్ లో బాధ్యతగల లైన్ ఇన్స్పెక్టర్ పిట్టల రాజు పట్టపగలే మద్యం సేవిస్తూ నేటిధాత్రి ప్రతినిధి కెమెరాకు చిక్కాడు. మధ్యాహ్నం 12:30 గంటల నుండి మద్యం సేవిస్తే విధులు ఏ విధంగా నిర్వర్తిస్తారు అని లైన్ ఇన్స్పెక్టర్ పిట్టల రాజును వివరణ అడగగా మద్య మత్తులోనే అక్కడి నుండి జారి కొనేందుకు ప్రయత్నించాడు.

## నేను ప్రైవేట్ అన్ మ్యాండ్ గా పని చేస్తా

మద్యం సేవిస్తూ నేటి ధాత్రి ప్రతినిధికి కెమెరాకి చిక్కిన లైన్మెన్ పిట్టల రాజును విద్యుత్ శాఖలో మీ ఉద్యోగం, బాధ్యత ఏమిటి అని అడగగా నేను ప్రైవేట్ వ్యక్తిని నేను అన్ మ్యాండ్ గా పని చేస్తా అని నివ్వరబోయే సమాధానాలు ఇచ్చారు.

## విచారణ చెపట్టి చర్యలు తీసుకోవాలి..

విద్యుత్తు విధి నిర్వహణలో భాగంగా బాధ్యత నిర్వర్తించకుండా నిత్యం మద్యం మత్తులోనే ఉంటున్న లైన్ ఇన్స్పెక్టర్ పిట్టల రాజు పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కూడా అనేకసార్లు మద్యం సేవిస్తూ విధులకు ఆటంకం కల్పించే వారిని ప్రజలు తెలుపుతున్నారు.

# ఏపీ కంటే తెలంగాణలోనే కరువెందుకు?

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ అక్కడ నీటిని సమర్థంగా వినియోగించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో కరువు పరిస్థితులు లేనప్పుడు తెలంగాణలోనే కరువు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కరువు పరిస్థితులను చంద్రబాబు నాయుడు సమర్థంగా నిర్వహించారని అభినందించారు. ఈ మేరకు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సాగునీరు, కరువు నిర్వహణపై చర్చకుదారితీశాయి.

## తక్కువ వర్షపాతంతోనూ నీటి వినియోగం

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ నీటిని ఎత్తిపోసుకుని వినియోగించుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీతో పోలిస్తే తెలంగాణలోనే కరువు పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయని ప్రశ్నించారు. నీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్వహణ, సాగునీటి వినియోగంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన వ్యాఖ్యల సారాంశం.

## చంద్రబాబుకు అభినందనలు

కరువు పరిస్థితులను చంద్రబాబు నాయుడు బాగా నిర్వహించారని కేటీఆర్ ప్రశంసించారు. వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ నీటిని వినియోగించుకునే విషయంలో ఏపీ అనుసరించిన విధానాలను తెలంగాణతో పోల్చుతూ మాట్లాడారు.

## నిజం నిలకడ మీద తేలుతుంది

ఇటీవల ఈనాడు దినపత్రిక క్షమాపణ చెప్పిన అంశాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. "నిజం నిలకడ మీదనే తేలుతుంది" అని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పినట్లు వచ్చిన అంశంపై స్పందిస్తూ, ఆమె ఏం చెప్పారో తాను చూడలేదన్నారు. ఇంకా క్షమాపణలు చెప్పాల్సిన వారు చాలామంది ఉన్నారని పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఒకవైపు తెలంగాణలో కరువు నిర్వహణ, సాగునీటి వినియోగంపై రాజకీయ చర్చ ప్రాధాన్యం సంతరించుకోగా, మరోవైపు ఇటీవల చోటుచేసుకున్న క్షమాపణల వ్యవహారాలపైనా ఆయన స్పందన ఆసక్తికరంగా మారింది.

# ఏ ఎమ్మెల్యేకూ నిధులివ్వలేం!

**అనిరుధ్‌రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది**
**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం**

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ప్రస్తుతం ఒక్క ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికే కాకుండా, ఏ ఎమ్మెల్యేకూ నిధులు కేటాయించే పరిస్థితి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నిధుల కేటాయింపుపై అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎమ్మెల్యేలందరికీ నిధులు ఇవ్వడం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు.

## క్రమశిక్షణ కమిటీ పరిధిలోకి వ్యవహారం

నిధులు అడిగిన అనిరుధ్‌రెడ్డి వ్యవహారాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశాలపై కమిటీ తగిన విధంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ అంతర్గతంగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చర్చనీయాంశంగా మారింది.

## అందరికీ ఒకే విధానం

నిధుల విషయంలో ఒక్క అనిరుధ్‌రెడ్డిని మాత్రమే ప్రత్యేకంగా చూడటం లేదని, ఏ ఎమ్మెల్యేకూ ప్రస్తుతం నిధులు ఇచ్చే పరిస్థితి లేదని టీపీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. మరోవైపు, నిధుల అంశాన్ని పార్టీ క్రమశిక్షణ వ్యవహారంతో ముడిపెట్టడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ వ్యవహారంపై పార్టీ నాయకత్వం తదుపరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# టామ్‌కామ్ పేరుతో టోకరా!

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న టామ్‌కామ్ (యావీజూవీ) వ్యవహారంలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి విదేశీ పర్యటనలు, టామ్‌కామ్ ద్వారా ఉద్యోగాల కల్పనపై పలు ప్రశ్నలు లేవనెత్తారు.

## ఉచిత అవకాశాలకు లక్షల రూపాయలా?

విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఉద్దేశించిన టామ్‌కామ్ ద్వారా జర్మనీలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.4.10 లక్షలు వసూలు చేశారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. సుమారు 200 మంది నుంచి డబ్బులు తీసుకున్నప్పటికీ కనీసం పది మందిని కూడా జర్మనీకి పంపించలేదని పేర్కొన్నారు. ఉచితంగా కల్పించాల్సిన అవకాశాల కోసం నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేయడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## టామ్‌కామ్ పేరు లేకుండా ఒప్పందాలు

జర్మనీలో ఉద్యోగాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలపై టామ్‌కామ్ ఇటీవల ప్రకటనలు ఇచ్చిందని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వాటిని చూసి వందలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. అయితే, టామ్‌కామ్ పేరు లేకుండా 'ఫెయిర్ ట్రేట్' అనే సంస్థ పేరుతో ఉన్న ఒప్పందాలపై యువతతో సంతకాలు చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని కోరారు.

## ఇంజినీరింగ్ ఉద్యోగమని చెప్పి.. మాంసం దుకాణంలో పని

మెకాట్రానిక్స్ విభాగంలో ఉద్యోగం కల్పిస్తామని చెప్పి ఓ యువకుడిని జర్మనీకి పంపించారని, అక్కడికి వెళ్లిన తర్వాత బీఫ్, మటన్ తదితర మాంసాన్ని కోసే పని అప్పగించారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో యువతకు ఒక పని చెబుతూ, అక్కడికి వెళ్లాక మరో పని చేయిస్తున్నారని విమర్శించారు. ఇతర యువకుల పరిస్థితి కూడా ఇలాగే ఉందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం, సంబంధిత సంస్థలు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

## విదేశీ పర్యటనల ఖర్చెంత?

మంత్రి వివేక్ వెంకటస్వామి దక్షిణ కొరియా, జపాన్, జర్మనీ పర్యటనలకు వెళ్లారని ప్రవీణ్‌కుమార్ ప్రస్తావించారు. మంత్రి, అధికారుల విదేశీ పర్యటనలకు ప్రజాధనం ఎంత ఖర్చు చేశారో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. టామ్‌కామ్ పేరుతో జరుగుతున్న వ్యవహారాలపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా?

తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను విదేశీ ఉపాధి పేరుతో మోసం చేయడం ఆందోళనకరమని అన్నారు. మధ్యవర్తుల మోసాలను అరికట్టేందుకు గత ప్రభుత్వం 2014లో టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఉద్యోగం పేరుతో మరో పని అప్పగించే పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రభుత్వం వివరించాలని ప్రశ్నించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి తన కుమారుడు గడ్డం వంశీకృష్ణను కూడా ఇలాంటి పరిస్థితుల్లో విదేశాలకు పంపిస్తారా అని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు, ఉద్యోగాల వివరాలు, విదేశీ పర్యటనల ఖర్చులపై ప్రభుత్వం సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తాం

▸▸వెంకటాపూర్‌లో రూ.99 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రారంభం

▸▸రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ములుగు, నేటిధాత్రి:** గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి, మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని విధాలా కృషి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్మన్ శ్రీనివాస్‌తోపాటు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్లను మంత్రి ప్రారంభించారు. సీఆర్ఆర్ (ప్లెయిన్) 2025--26 నిధులతో రూ.54 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, సీఆర్ఆర్ (ఎస్‌సీపీ) 2024--25 నిధులతో రూ.45 లక్షల అంచనా వ్యయంతో సీసీ డ్రెయిన్ల పనులు చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గతంలో కాలనీలో పర్యటించినప్పుడు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. స్థానిక సర్పంచ్, నాయకుల సూచనలు, సలహాలు, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.ఆశించిన మేర వర్షాలు కురవని నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, ప్రతి కుటుంబం నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు.గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అన్నారు. గ్రామాల్లో రోడ్లు, మురుగునీటి కాలువలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష

▸▸మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి....

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రతిరోజూ జరుగుతున్న కార్యక్రమాల పురోగతిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. ప్రతి ఓటు అమూల్యమైనదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైనవని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓటరు నమోదు చేయించడంతోనే బాధ్యత ముగియదని, నమోదు చేసుకున్న ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటు వేసేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ మాజీ మున్సిపల్ చైర్మన్ సిద్దు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గుండంపల్లి మీదుగా ఖానాపూర్ వరకు బస్సు నడిపేందుకు ఆర్టీసీ ఆర్ఎం రాజు సానుకూల స్పందన

**మల్లాపూర్, నేటిధాత్రి:** గుండంపల్లి ప్రజల బస్సు సౌకర్యం కోసం సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య వినతి గురువారం రోజు జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖతో కరీంనగర్‌లోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఆర్ ఎం రాజు ని కలిసి గుండంపల్లి గ్రామ ప్రజలకు మెరుగైన బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా కోరుట్ల డిపో నుంచి గుండంపల్లి, మల్లాపూర్ మీదుగా ఖానాపూర్ వరకు బస్సు నడపాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనిపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. అలాగే కోరుట్ల నుంచి గుండంపల్లికి వచ్చే బస్సులు అదనంగా ఉదయం 11 గంటలకు, రాత్రి 8 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. అదేవిధంగా మెట్‌పల్లి డిపో నుంచి రాయికల్‌కు వెళ్లే ప్రతి బస్సు గుండంపల్లి గ్రామం మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరడం జరిగింది. గుండంపల్లి గ్రామ ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించి, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు మరియు ప్రయాణికులకు మెరుగైన బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ప్రజా సౌకర్యమే లక్ష్యం... గుండంపల్లి అభివృద్ధే ధ్యేయం అని సర్పంచ్ పద్మ నరసయ్య తెలిపారు.

# శాయంపేట మండలం లో వరి పంటల క్షేత్ర పరిశీలన

శాయంపేట నేటిధాత్రి:
శాయంపేట మండలంలోని జోగంపల్లి, పెద్దకోడేపాక, మైలారం మరియు కొప్పుల గ్రామాల్లో పరకాల సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశాల మేరకు వరి పంటల క్షేత్ర పరిశీలన చేశారు. వరంగల్-44 (సిద్ధి) వరి రకాల పంటలను సంబంధిత రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పంటల ప్రస్తుత స్థితిగతు లను, పొలాల్లో పంట ఎదుగుదల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తిం చిన అంశాలతో సమగ్ర నివేదికను తయారు చేయడం జరిగింది. అనంతరం, పరిశీలన నివేదికను పరకాల సహాయ వ్యవసాయ సంచాలకులకు సమర్పించి, పంటల పరిస్థితిని శాస్త్రీయంగా విశ్లేషించి తదుపరి చర్యలు చేపట్టేందుకు సంబంధిత శాస్త్రవేత్తను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపవల సిందిగా కోరడమైనది.

# బీఆర్ఎస్‌కు షాక్ కాంగ్రెస్‌లోకి చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్

**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ బీఆర్ఎస్ పార్టీని వీడి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన,
అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. వీరితోపాటు బిఆర్ఎస్ నుండి బండి శివకృష్ణ, శరత్,రామస్వామి,నితిన్, సుమన్,గణేష్,రమాకాంత్ దాదాపు 20 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

▸▸పనుల్లో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం.. నిర్లక్ష్యంపై షోకాజ్ నోటీసుకు ఆదేశం

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.
గురువారం కాసిపేట,తాండూర్ మండలాలతో పాటు బెల్లంపల్లిలో పలు విద్యాసంస్థలు,నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.వంటశాలను తనిఖీ చేసి,విద్యార్థులకు నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందించాలని సూచించారు.వంటల్లో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని తెలిపారు.రేకులగూడలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు.

▸▸**విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి....** తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న డి.ఎ. జుగా వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి,త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని సూచించారు.మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టం చేశారు.తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న భోజనశాల పనులను పరిశీలించి,త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.తరగతి గదుల్లో విద్యార్థులకు సరైన విద్యా వాతావరణం కల్పించడంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించడంతో, సంబంధిత ప్రత్యేక అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

▸▸**నాణ్యతా ప్రమాణాలు పాటించాలి...** బెల్లంపల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత నివాస పాఠశాల పనుల పురోగతిని పరిశీలించారు.నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

▸▸**రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి....** బెల్లంపల్లి ఉప కలెక్టర్ కార్యాలయంలో ఉప కలెక్టర్ మనోజ్‌తో కలిసి నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. భూభారతి,భూదాన్ భూములు, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు,రెవెన్యూ సమస్యలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని,చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రహత్ పథకం భరోసా

▸▸రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స

**మహబూబాబాద్, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రహత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో అత్యవసర వైద్య చికిత్స అందించి, విలువైన ప్రాణాలను కాపాడటమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

▸▸**రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం....**
పథకం నిబంధనలు, అర్హతలకు అనుగుణంగా రోడ్డు ప్రమాద బాధితులు గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు, ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. అర్హులైన బాధితులు పథకం పరిధిలోని ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

▸▸**ప్రమాదం జరిగిన వెంటనే 112కు సమాచారం....** రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారిని వీలైనంత త్వరగా సమీపంలోని పథకం పరిధిలోని ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని కోరారు. బాధితులకు వైద్య సేవలు అందించే విషయంలో ఆసుపత్రి సిబ్బందికి అవసరమైన వివరాలు అందించి సహకరించాలని తెలిపారు.

▸▸**క్షతగాత్రులకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత....** రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే విషయంలో ప్రజలు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆదుకోవడంతో పాటు పోలీసులకు, వైద్య సిబ్బందికి సహకరించాలని సూచించారు.

▸▸**పీఎం రహత్ పథకంపై అవగాహన పెంచుకోవాలి...** ప్రజలు పీఎం రహత్ పథకానికి సంబంధించిన అర్హతలు, వైద్య సేవలు పొందే విధానం, పథకం పరిధిలోని ఆసుపత్రుల వివరాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ కోరారు. రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహకరించాలని తెలిపారు.

# రహదారిపై వరి కుప్పతో యువకుడికి తీవ్ర గాయాలు అక్రమ ఇసుక రవాణాపై మూడు కేసులు

▸▸బాధితుడు విషమ పరిస్థితిలో – మొగుళ్లపల్లి పోలీసుల కఠిన చర్యలు – ఎస్సై ముప్పు సురేష్ వెల్లడి

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఎల్లారెడ్డిపల్లి కాలువ సమీపంలోని ప్రధాన రహదారిపై గిరవేణి కొమురయ్య ధాన్యం కుప్ప ఉంచడంతో ప్రమాదం జరిగింది. 22.10.2026 రాత్రి 9:30 గంటలకు మోటార్ సైకిల్‌పై వెళ్తున్న భాషిక మహేందర్ ధాన్యం కుప్పను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. తలకు, చెంపకు, కుడి కంటికి తీవ్ర గాయాలవడంతో ప్రస్తుతం హనుమకొండలోని శ్రీనివాస పినాకిల్ ఆసుపత్రిలో విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి భార్య భాషిక మమత ఫిర్యాదు మేరకు మొగుళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.అలాగే 29.10.2026న మొగుళ్లపల్లి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మొగుళ్లపల్లి సమ్మక్క గద్దెల వద్ద, రంగాపూర్ బస్‌స్టాప్ వద్ద, పాత ఇస్సిపేట చర్చి వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గుర్తించారు. పోతుగల్ వాగు, కలికోటపల్లి వాగు, మొగుళ్లపల్లి వాగుల నుంచి ఇసుక తరలిస్తున్న ముగ్గురు డ్రైవర్ల వద్ద రవాణా అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు లేకపోవడంతో వారిపై మూడు కేసులు నమోదు చేశారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** గొల్ల బుద్దారం గ్రామంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగ సాగర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో నిత్యావసర సరుకుల నిల్వలు, వాటి నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా వసతి గృహానికి హాజరయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారికి నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యతనిస్తూ వసతి గృహ నిర్వహణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ తనిఖీలో వసతి గృహ సంక్షేమాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడిగా కూన శ్రీకాంత్

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ నియామకం అయ్యారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు జిల్లా అధ్యక్షులు డి నారాయణ పట్టణ అధ్యక్షులు జి మధు ఒక ప్రకటన కృతజ్ఞతలు తెలిపారు బిజెపి ఉపాధ్యక్షులు గా నియమించినందుకు పార్టీకి ప్రజలకు సేవలందిస్తానని అన్నారు ఈమేరకు ఆయన నియామక పత్రం అందుకున్నారు ఈకార్యక్రమంలో బి జేపీ నేతలు అయ్య గారి ప్రభాకర్ రెడ్డి శ్రీశైలం పెద్ది రాజు బాశెట్టి శ్రీనివాస్ సుబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి బాండారు కుమారస్వామి మహిళా బిజెపి నేత కల్పన కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

▸▸మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, నేటిధాత్రి:** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం మున్సిపాలిటీలోని 2,22వ వార్డులకు చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు.ఇటీవల మృతి చెందిన బొచ్చు చిన్ని కృష్ణ తల్లి నర్సమ్మ,బొచ్చు అశోక్(అయిలయ్య),తూముల సాంబయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యకర్తలు,వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి తల్లి రేగురి రంగమ్మ ప్రథమ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్సిడీపై పప్పుధాన్యాల విత్తనాల పంపిణీ

▸▸జిల్లా వ్యవసాయ అధికారి ఇ.సురేఖ

**జైపూర్, నేటిధాత్రి:** జాతీయ ఆహార భద్రతా పథకం, ఆత్మనిర్భరత పథకం కింద జైపూర్ మండలంలో రైతులకు సబ్సిడీపై పప్పుధాన్యాల విత్తనాలను గురువారం పంపిణీ చేశారు.మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి ఇ.సురేఖ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు మినుముల విత్తనాలు (వీబీఎన్-10 రకం), పెసర విత్తనాలు (మధిర-385 రకం) పంపిణీ చేశారు.నాలుగు కిలోల విత్తనాల సంచి పూర్తి ధర రూ.580 కాగా,సబ్సిడీపై రైతులకు కేవలం రూ.100కే అందజేశారు.ఈ పథకం ద్వారా రైతులకు తక్కువ ధరకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైపూర్ మండల వ్యవసాయ అధికారి సయ్యదా ఖుద్సియా,వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్యారాణి, శ్రావంతి,మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు జి. లక్ష్మణ్‌తో పాటు జైపూర్ మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

▸▸ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు

▸▸ఆకుల సుభాష్ ముదిరాజ్

**గణపురం, నేటిధాత్రి:** గణపురం ప్రభుత్వం ఈ సంవత్సరం ఉచిత చేప పిల్లలను జిల్లాలోని ఏ చెరువులో కానీ కుంటలో కానీ ప్రాజెక్టులలో గాని వదలలేదు జిల్లాలో ఘనప సముద్రం భీమ్ ఘన్పూర్ ఎడ్లపల్లి రిజర్వాయర్ మూడు పెద్ద చెరువులతో పాటు 748 చిన్న చెరువులు కుంటలు ఉన్నవి ఈ జిల్లాలో 133 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి 10573 మంది సభ్యుల కుటుంబాలు ఈ చెరువుల మీద ఆధారపడి ఉన్నాయి వర్షాలు లేక చెరువులు నిండక మత్స్య కార్మికులు జీవనోపాధి లేక ఎక్కడ పని దొరకక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చింది కావున ప్రభుత్వం మా మత్స్యకారుల జీవితాలను గమనించి చేప పిల్లలకు బదులు వారికి కేటాయించినటువంటి డబ్బులను నేరుగా మత్స్య సొసైటీలకు ఇవ్వవలసిందిగా మేము కోరడమైనది ప్రతి సంవత్సరం మా జిల్లాలోని చెరువులలో 2 కోట్ల 15 లక్షల 47 వేల చేప పిల్లలు పోయాల్సిన డబ్బులు మా మత్స్యకారుల అకౌంట్లో నేరుగా వేయడంతోపాటు ఈ మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలని మేము కోరడమైనది

# రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలోని పలు గ్రామాల్లో రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంగన్వాడీ, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధితో పాటు మహిళలు, చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# Security, Skills, and Investment: The Success Formula for the 'Fourth City'!




- New Police Commissionerate launched to instill confidence for investments.
- Tech-driven policing deployed to safeguard the AI City and Pharma Hubs.
- A dedicated Commissionerate established as a protective shield, even before the arrival of industries.
- Inspection of the Skills University project; foundation stone laid for the 'NIUM' campus.
- The 'City of the Future' set to serve as a showcase for the upcoming Global Summit in December.
- A new era of development for Telangana, blending education with modern governance.
- Everything in readiness for the Global Summit.
- Chief Minister to host a 'curtain-raiser' event in Delhi on October 29.
- A strategic initiative to groom human resources in alignment with industrial requirements.

**NetiDhathri , Hyderabad :**
Chief Minister Anumula Revanth Reddy conducted a whirlwind visit today (October 19, 2026) to the 'Bharat Future City' area in Ranga Reddy district. This visit highlighted the ambitious measures being taken by the government to strengthen industrial, educational, and administrative frameworks in a region poised to become a primary growth corridor for Hyderabad. The office building of the newly established 'Future City Police Commissionerate' in Ibrahimpatnam was inaugurated. A visit was made to the 'Young India Skills University' within the Future City area to inspect the ongoing construction work. Preparations for the 'Invest Telangana Global Summit 2026,' scheduled to be held from December 7 to 9, were reviewed. The foundation stone was laid for the 'National Institute of Urban Management' (NIUM) campus building in Kurmidda village, Yacharam mandal. Subsequently, a high-level review meeting was held with officials regarding the Future City master plan and future course of action.

### Assurance for Investments: Establishment of a Dedicated Police Commissionerate

Hyderabad is set to shine even brighter on the global map with the development of a 'fourth city.' In 'Bharat Future City'—a project taking shape with world-class infrastructure—the government has established a dedicated Police Commissionerate, placing the highest priority on law and order. This decision was made not only to support the establishment of industries but also to ensure the security of upcoming institutions like the 'Young India Skills University' and the 'National Institute of Urban Management' (NIUM). Notably, this Commissionerate has been launched ahead of the Global Investors Summit scheduled for December. It serves as a foundation to attract a significant influx of investments into the real estate and industrial sectors. 'Future City' is expanding rapidly, evolving beyond just a real estate development into a major industrial and commercial hub. For large global corporations to invest here, international-standard law and order are essential; hence, the government has set up this specialized Police Commissionerate. This strategic move, aimed at strengthening law and order, is designed to instill confidence among international entrepreneurs and investors. This is the fourth police commissionerate established within the Greater Hyderabad area, following Hyderabad, Cyberabad, and Malkajgiri (formerly Rachakonda). It was formed by carving out key areas from the jurisdictions of Cyberabad and Rachakonda. Typically, police jurisdictions are reorganized only after cities expand, populations grow, and crime rates rise. However, for the 'Future City' project, the government is employing a modern strategy: "planning leads development." By establishing an international-standard security ecosystem well before the arrival of industries or a significant increase in population, the region has been transformed into an "investment-ready" hub. The prestigious 'Invest Telangana Global Summit 2026' is scheduled to take place in the 'Future City' from December 7 to 9. Ahead of this, Chief Minister Revanth Reddy is set to meet with CEOs of global corporations during a curtain-raiser event in Delhi on October 29. When multinational corporations (MNCs) consider investments, law and order is a primary concern; the creation of a dedicated commissionerate sends a strong message that Telangana offers a secure business environment for international organizations. CM Revanth Reddy is set to meet with CEOs of global companies at a curtain-raiser event in Delhi on October 29. When considering investments, multinational corporations (MNCs) primarily look at the state of law and order. By establishing a dedicated commissionerate, a strong message has been sent that Telangana offers a secure business environment for international organizations.

**ముత్తారం, నేటిధాత్రి:** ముత్తారం మండలం ఖమ్మం పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల సురేష్ కవిత కుమార్తె సాన్విక కర్ణ వేదన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు ముత్తారంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వధించారు ఈ కార్యక్రమం లో ముత్తారం మండల బీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాగీర్ సమ్మయ్య గ్రామ శాఖ అధ్యక్షులు పర్శ ఓదెలు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, తోడేటి శశికుమార్, వేల్పుల రమేష్, మంథని సతీష్, మాయ రాములు, ప న్నాల సూరయ్య, వర్శ సాయిలు, వేల్పుల సదయ్య, పెద్ది రాజ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# జెండా కర్రను తొలగించి కాంగ్రెస్ ఫ్లెక్సీలు కట్టిన వారిపై చర్య తీసుకోవాలి

▶▶ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ...

▶▶మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ...

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా కర్రను తొలగించి, ఆ ప్రదేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై ఎమ్మార్పీఎస్ జెండాను, జెండా కర్రను తొలగించిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్కు సంబంధించిన జెండాను, జెండా కర్రను తొలగించి అదే ప్రదేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు కట్టడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి సంఘానికి, ప్రతి సంస్థకు తమ భావాలను వ్యక్తం చేసుకునే హక్కు ఉంటుందని తెలిపారు. ఒక సంఘానికి సంబంధించిన జెండాను తొలగించడం వల్ల ఆ సంఘం నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని అధికారులు గుర్తించి విచారణ జరపాలని ఆయన కోరారు. జెండా, జెండా కర్రను తొలగించిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటనపై అధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని రామ్ రామ్ చందర్ మాదిగ మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు.

# మంచినీరు, విద్యుత్ పొదుపునకు ప్రజలు సహకరించాలి.

క్యాతన్పల్లి మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి...

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి మంచినీటి, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు నీరు, విద్యుత్ను పొదుపుగా వినియోగించాలని క్యాతన్పల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళీ కృష్ణ విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటి వృధాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇళ్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరం లేనప్పుడు నీటి కుళాయిలను మూసివేయాలని, పైపులైన్లు, కుళాయిలు, వాటర్ ట్యాంకుల వద్ద లీకేజీలు గుర్తిస్తే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

బోర్ల వద్ద అవసరమైనంత నీటిని వినియోగించిన వెంటనే మోటార్లను నిలిపి వేయాలని సూచించారు .అవసరం లేనప్పుడు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, ఏసీలు, ఇతర విద్యుత్

పరికరాలను ఆఫ్ చేయాలని, పగటిపూట సహజ వెలుతురును వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్, మంచినీటి పొదుపులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. "విద్యుత్ను ఆదా చేద్దాం -- మంచినీటిని సంరక్షిద్దాం -- భావితరాలకు సహజ వనరులను అందిద్దాం" అని పిలుపునిచ్చారు.

# కోనో కార్పస్ చెట్లు పర్యావరణానికి హాని చేస్తాయి.

**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి పట్టణంలోని రోడ్డు మధ్య భాగంలో నాటినటువంటి కోనో కార్పస్ మొక్కల ద్వారా జీవరాశికి పర్యావరణానికి చాలా హానికరమని సైంటిస్టులు వివరించారు. వీటి శాస్త్రీయ నామం కొనో కార్పాస్ హెరెక్టర్స్. ఏలాంటి కరువు పరిస్థితులను అయినా సరే ఎదుర్కోవడం, చిన్న కాండం ఉన్న చాలు ఏపుగా పెరగడం. ఈ చెట్ల ప్రత్యేకత. అయితే ఈ చెట్లను అధికంగా నాటారు. కానీ వీటివల్ల పర్యావరణం దెబ్బతింటుందని మన ఆరోగ్యానికి హాని కలుగుతుందని సైంటిస్టులు చెప్పడంతో చాలా వరకు రాష్ట్రంలో ఈ చెట్లను నరికేస్తున్నారు. అయినప్పటికీ మూడు నుంచి మళ్లీ ఆకులు పుట్టుకొస్తున్నాయి. అంటే ఈ చెట్లు ఎలాంటి పరిస్థితుల్లో పెరుగుతాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ చెట్లను తెలంగాణ,ఏపీతోపాటు గుజరాత్,తమిళనాడు తదితర రాష్ట్రాల్లో నరికేస్తున్నారు. అనేక కాలనీలో సైతం ఈ చెట్ల వల్ల హాని కలుగుతుందని తెలుసుకొని నరికేస్తున్నారు. అయితే ఈ చెట్లు నిజంగానే హానికరమా.. సైంటిస్టులు ఏం చెప్తున్నారు. అన్నా వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. శీతాకాలంలో అధికంగా పువ్వులను పూస్తాయి దీంతో ఆ పువ్వులు నుంచి వెదజల్లే ఉప్పొడి గాలిలో కలుస్తుంది. ఇది మనకు అనేక అలర్జీలను కలగజేస్తుంది శీతాకాలంలో



సహజంగానే శ్వాసకోశ సమస్యలు మనకు అధికంగా వస్తుంటాయి. అలాంటి సమయంలో ఈ పప్పుడిని గనుక పిలిస్తే శ్వాసకోశ సమస్యలు ఇంకా ఎక్కువ అయ్యే అవకాశాలు ఉంటాయి. అదే అలర్జీలు ఉన్నవారికి అయితే సమస్య మరింత తీవ్రంగా అవుతుంది. కోనో కార్పస్ చెట్ల పప్పుడీ అధికంగా అలర్జీలను కలిగిస్తుంది. దీంతో తీవ్రమైన దగ్గు జలుబు ఆస్తామా వంటి సమస్యలు వస్తాయి. తరచూ ముక్కు నుంచి నీళ్లు కారడం, చర్మంపై దద్దుర్లు ఏర్పడడం,దురదలు రావడం వంటి సమస్యలు వస్తుంటాయి. శ్వాసకోశ వ్యవస్థ పనితీరు కూడా దెబ్బతింటుంది. ఈ చెట్ల వల్ల పర్యావరణంపై కూడా ప్రభావాన్ని చూపిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ చెట్ల వేర్లు భూమి లోపలి పొరల్లోకి చాలా సులభంగా చుచుకుపోతాయి. ఎంత చిన్న చెట్లు అయినా సరే వేర్లు బాగా లోపలికి వెళ్తాయి. అంతేకాకుండా భూగర్భ జలాలను మొత్తం పీల్చుకుంటాయి. దీంతో ఇతర చెట్లకు కావలసిన మీరు సరిగ్గా లభించదు. అలాగే బోర్లు కూడా అడుగంటి పోతాయి. దీంతో తీవ్ర నీడి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక కోనో కార్పస్ చెట్లను పెంచడం క్షేమకరం కాదని సైంటిస్టులు తెలిపారు. ఈ చెట్ల వీర్ల వల్ల భవన నిర్మాణాలకు సైతం తీవ్ర నష్టం కలిగిస్తుందని చెబుతున్నారు. ఈ చెట్ల పేర్లు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలోకి కూడా వెళ్లగలవని పునాదుల్లో చేరి నిర్మాణాలకు ప్రమాదం తెచ్చి పెడతాయని అంటున్నారు. ఈ మొక్కలను పెంచడం అన్ని రకాలుగా హాని కలుగుతుందని కనుక వాటిని నరికేయాల్సిన అవసరం ఉందని గుర్తించిన సైంటిస్టులు ఇదే విషయాన్ని చెబుతూ వస్తున్నారు అందుకనే చాలా రాష్ట్రాల్లో ఈ చర్మం తొలగిస్తున్నారు అత్యంత ఆకర్షణీయంగా ఉంటాయి కానీ పర్యావరణానికి, జీవులకు చేసే నష్టం చాలానే ఉంటుందంటున్నారు. అయితే ఈ చెట్లు ఉన్న ప్రాంతంలోని నేల కూడా నిర్జీవంగా మారిపోతుందని, నెలలో ఉండే పోషకాలను ఈ చెట్లు పోతిగా శోషించుకుంటాయని, దీంతో ఇతర చెట్లు, మొక్కలు పెరగడం కష్టమవుతుందని కూడా పరిశోధకులు చెబుతున్నారు. ఇన్ని రకాలుగా నష్టం కలుగజేస్తున్నాయి కనుక వీటిని తొలగిస్తేనే మంచిదని పర్యావరణ వేత్తలు కూడా అంటున్నారు. కావున మన మున్సిపాలిటీ రహదారి మధ్యలో ఉన్న ఈ మొక్కలను ప్రజల శ్రేయస్సు కొరకు తొలగించాలని వీటిని గూర్చి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని మునిసిపల్ చైర్మన్, కమిషనర్లు వెంటనే వీటిని తొలగించాలని ప్రజలు కోరుచున్నారు.

# భార్య కాపురానికి రాలేదని మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య.

**చిట్యాల, నేటిధాత్రి:** భూపాల్పల్లి జిల్లా, చిట్యాల మండల పరిధిలోని గాంధీనగర్ జడ లపేట గ్రామానికి చెందిన బోనగిరి తేజ (26) అనే యువకుడు మనస్థాపంతో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాంధీనగర్ గ్రామానికి చెందిన బోనగిరి భద్రయ్య కుమారుడు తేజకు, నాలుగు సంవత్సరాల క్రితం చెల్పూర్ గ్రామస్తుడైన కోడిపుంజుల భద్రయ్య కూతురు స్పందనతో వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల కొడుకు కలదు. సుమారు ఒక నెల రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో భార్య స్పందన తన పుట్టినా ఊరు చేల్పూర్ కు వెళ్ళింది. భార్యను కాపురానికి రావాలని తేజ ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఆమె రాకపోవడంతో మనస్థాపానికి గురయ్యాడు. దీంతో 28-10-2026 న సాయంత్రం(రాత్రి ) సుమారు 8:00 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ కనిపించకుండా గుర్తుతెలియని పురుగుల మందు తాగి కిందపడి కొట్టుకుంటున్నాడు. ఇది గమనించిన మృతుడి తల్లి సరమ్మ ఇంటి పక్కన ఉన్న బండారి సాయికుమార్కు చెప్పగా, వెంటనే సాయికుమార్ 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. అంబులెన్స్ ద్వారా భూపాల్పల్లిలోని వంద పడకల ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11:05 గంటల సమయంలో మరణించాడు. మృతుని తండ్రి బోనగిరి భద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతిపై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఆయన పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటనపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై పోచంపల్లి సతీష్ వెల్లడించారు.

# సూర్యాపేటను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దుతాం:

▶▶జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....

**సూర్యాపేట, నేటిధాత్రి:** జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడవే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందడుగు వేస్తున్నది. పిల్లల హక్కుల పరిరక్షణ, వారి స్వేచ్ఛ అభిరుచులు ఆలోచనా విధానంపై అవగాహన కల్పించేందుకు యూనిసెఫ్తో జిల్లా యంత్రాంగం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ

మందిరంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులు, విద్యాశాఖ క్లస్టర్, గ్రామస్థాయి రిసోర్స్ పర్సన్లు, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పిల్లల హక్కులు, మానసిక వికాసం, వారి ఆలోచనా సరళి, సమస్యలను గుర్తించడం,వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి అధికారి పిల్లల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలలు తమ హక్కులను స్వేచ్ఛను పూర్తిస్థాయిలో అనుభవించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లల్లోని నైపుణ్యాలు,అభిరుచులను గుర్తించి, వారు స్వచ్ఛందంగా తమ ప్రతిభను ప్రదర్శించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ శిక్షణ సూర్యాపేటను ఆదర్శ బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి ఫిలిప్స్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా రెవెన్యూ అధికారి రాంబాబు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ట్రైని డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనుష జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి. రవికుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉపేంద్ర, వివిధ ప్రాజెక్టుల సీడీపీవోలు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షిత్ బచ్పన్ అభియాన్ సురక్ష అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న చేర్యాల జడ్జి బానోత్ శ్రీరామ్

**చేర్యాల, నేటిధాత్రి:** చేర్యాల కోర్టు పరిధిలో గల కస్తూరిబా బాలికల కళాశాలలో సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు సురక్షిత్ బచ్పన్ అభియాన్ సురక్ష కార్యక్రమంలో స్థానిక జడ్జి బానోత్ శ్రీరామ్ గారు ఫోక్సో కేసులో పై అవగాహన కల్పిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు స్థానిక జడ్జి మాట్లాడుతూ ఫోక్సో కేసుల్లో శిక్షలు కఠినంగా అమలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ రమేష్ నాయక్ ఎస్సై అపూర్వ రెడ్డి మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరేళ్ల వీర మల్లయ్య ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్ సీనియర్ న్యాయవాదులు భూమిగారి మనోహర్ న్యాయవాదులు పొన్నం సురేష్ నల్గొండ సంతోష్ గుస్కా వెంకటేష్ నీరటి రాజలింగం బైరగోని ప్రసాద్ రామకృష్ణారెడ్డి ఆంజనేయులు సాగర్ తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**21వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి....**

**పరకాల, నేటిధాత్రి:** పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని 21వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన వారు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో వారి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు నమోదు చేసుకోవాలని ఒంటేరు చక్రి విజ్ఞప్తి చేశారు.

# పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి - ఎల్ నినో నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి : పల్లికొండ యాదగిరి

**మంగపేట, నేటిధాత్రి:** రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లికొండ యాదగిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ నవంబర్6 6వ తేదీ లోపు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి. మీ ఒక్క ఓటు మీ భవిష్యత్తును మారుస్తుంది" అని పిలుపునిచ్చారు.

**పట్టభద్రుల ఓటు ప్రాధాన్యత గురించి ఆయన మాట్లాడుతూ...** "ఇది సాధారణ ఎన్నిక కాదు, ఇది చదువుకున్న పట్టభద్రులు మాత్రమే ఓటు వేసే ప్రత్యేక ఎన్నిక. మన చదువు, ఉద్యోగాలు, ఉన్నత విద్య, స్కాలర్షిప్ సమస్యలను శాసన మండలిలో ప్రశ్నించే నాయకుడిని ఎన్నుకునే అవకాశం. మీరు ఓటు వేయకపోతే మీ గొంతు వినిపించే వారు ఉండరు. కాబట్టి ప్రతి పట్టభద్రుడు తనతో పాటు మరో ఇద్దరు పట్టభద్రులను కూడా ఓటరుగా నమోదు చేయించాలి" అని యువతకు సూచించారు.

**అదేవిధంగా రైతులకు ఆయన సూచనలు చేస్తూ..** "ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల ఎండలు తీవ్రంగా పెరిగి, కరువు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా పడి పంటలు దెబ్బతినే అవకాశం ఉంది. కాబట్టి రైతులు పంటలు వేసే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి కొరత ఉన్న పంటలు వేయకుండా, ప్రభుత్వం సూచించే ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి" అని తెలిపారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేస్తుంది అని ఆయన తెలిపారు:**

1. ఇందిరమ్మ ఇండ్లు: నిరుపేదలకు, సొంత ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, గౌరవప్రదమైన నివాసం కల్పిస్తోంది.
2. ఉచిత సన్న బియ్యం పంపిణీ: రేషన్ దుకాణాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఆకలి బాధ లేకుండా చేస్తోంది.
3. కొత్త రేషన్ కార్డుల పంపిణీ: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి, సంక్షేమ పథకాలు అందేలా చేస్తోంది.
4. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ: రైతులను రుణ భారం నుండి విముక్తి చేయడానికి రూ. 2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేసి, రైతన్నకు అండగా నిలిచింది.
5. మహిళలకు వడ్డీ లేని రుణాలు: మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి వైపు ప్రోత్సహిస్తోంది.

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల, రైతుల, యువత, మహిళల పక్షాన ఉంటుందని, ప్రజలంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.

## బిట్స్ స్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సాయి శరత్**

**పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**పరకాల, నేటిధాత్రి:** పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధానికి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పరకాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ జి.సాయి శరత్ అన్నారు.జాతీయ న్యాయ సేవా సంస్థ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ,హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థల ఆదేశాల మేరకు సురక్షిత్ బచ్పన్ అభియాన్ ఫ్యాన్ ఇండియా క్యాంపెయిన్లో భాగంగా గురువారం పరకాలలోని బిట్స్ స్కూల్లో పోక్సో చట్టం-2012పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి జి.సాయి శరత్ మాట్లాడుతూ పోక్సో చట్టం 18 సంవత్సరాల లోపు వయస్సు

గల బాలబాలికలందరికీ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఈ చట్టం బాలికలకే కాకుండా లైంగిక వేధింపులకు గురయ్యే బాలురకు కూడా సమాన రక్షణ అందిస్తుందని వివరించారు. నేర తీవ్రతను బట్టి నిందితులకు కఠినమైన జైలు శిక్షలు,యావజ్జీవ కారాగారం వంటి శిక్షలు విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిల్లలపై లైంగిక నేరాలు జరిగినట్లు తెలిసినప్పుడు ఉపాధ్యాయులు,వైద్యులు,పొరుగువారు సహా ఎవరైనా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. నేరానికి సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టడం కూడా చట్టపరమైన పరిణామాలకు దారితీస్తుందని తెలిపారు. బాధితులు,వారి కుటుంబ సభ్యులు లేదా సమాచారం తెలిసిన వారు సహాయం కోసం 1098 చైల్డ్ హెల్ప్లైన్,112 అత్యవసర సేవలను వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రస్తుత రోజుల్లో యూట్యూబ్,గూగుల్,ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్,ఎక్స్ (ట్విట్టర్),లింక్డ్ఇన్ వంటి సామాజిక మాధ్యమాలు విద్యార్థుల జీవితాలపై మంచి,చెడు ప్రభావాలను చూపుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని,అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, ఆన్లైన్లో ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్,లోక్ అదాలత్ సభ్యుడు ఒంటేరు రాజమౌళి,పరకాల ఎస్ఐ.పవన్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు గీతాంజలి స్కూల్ విద్యార్థుల ఎంపిక

**విజేతలను వర్చువల్గా అభినందించిన చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు**

**ఉత్తమ ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎదగాలని పిలుపు**

**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్లోని ఓసీటీ స్టేడియంలో ఎస్జీఎఫ్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన 70వ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో నర్సంపేట గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలుర విభాగంలో నర్సంపేట-ఖానాపూర్ జోన్కు ప్రాతినిధ్యం వహించి ప్రథమ బహుమతి సాధించిన కడుదూరి అభినయ్, అలాగే అండర్-14 విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన జట్టులో ప్రతిభ చూపిన వాంకుడోత్ రితీష్, బోడ మనీలు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు గురువారం వర్చువల్ విధానంలో ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో తమ పాఠశాలలో ప్రతిరోజూ క్రీడా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల్లోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాబోయే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజి స్కూల్ అడ్వైజర్ రంగనాథ్, ప్రిన్సిపల్ జంగా సింహాద్రి, అకాడమిక్ డీన్ గంధం స్వాతి దేవేందర్, హెచ్ఆర్ రాయబోస్, ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చిలుపూరి సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయులు యాట రవికుమార్ ముదిరాజ్, వర్స అఖిల, ఉదయ్, దినేష్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## యువత గంజాయి మత్తుకు బానిస కావొద్దు

**భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు!**

**యువతకు బీజేవైఎం నేత చీర్లవంచ శ్రవణ్ కుమార్ పిలుపు**

**హన్మకొండ, నేటిధాత్రి:** నేటి యువత దేశ భవిష్యత్తుకు పునాది. చదువులో, క్రీడల్లో, ఉద్యోగాల్లో రాణించాల్సిన యువత కొందరు చెడు అలవాట్లకు, ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం ఆందోళన కలిగించే విషయం. క్షణిక ఆనందం కోసం మత్తుకు అలవాటు పడితే ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, కుటుంబ సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. గంజాయి వినియోగం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా సామర్థ్యంపై ప్రభావం పడవచ్చు. ముఖ్యంగా యువ వయస్సులో మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం ఎంతో అవసరం. స్నేహితుల ఒత్తిడికి లొంగకుండా, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలి. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలు, విద్య, సామాజిక సేవ, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలి. గంజాయికి అలవాటు పడిన వారిని అవమానించకుండా, అవసరమైన వైద్య సహాయం అందించి సరైన మార్గంలో నడిపించాలి. "మత్తు వద్దు -- మంచి భవిష్యత్తు ముద్దు! గంజాయికి దూరంగా ఉండండి... మీ కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవండి!" యువతలో మత్తు పదార్థాలపై అవగాహన పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

## తెలంగాణలో వెలుగులు నింపుతున్న గృహజ్యోతి - పేదలకు వరంలి

**కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ, పేదల పార్టీ – జీరో కరెంటు బిల్లుతో లబ్ధి పొందుతున్న లక్షలాది కుటుంబాలు : మెరుగు సురేష్ గౌడ్...**

**మొగలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు పథకం గృహజ్యోతి ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని భూపాలపల్లిజిల్లా కాంగ్రెస్ నాయకులు మెరుగు సురేష్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ, పేదల పార్టీ అని అన్నారు. పేదవాడి కష్టం తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అందుకే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా గృహజ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తూ, రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు జీరో కరెంటు బిల్లు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలపై విద్యుత్ భారం పూర్తిగా తగ్గిందని, ప్రతి నెలా వందల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెరిగిన కరెంటు చార్జీలతో ఇబ్బంది పడిన ప్రజలకు, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం గృహజ్యోతి ద్వారా పెద్ద ఊరట కల్పించిందని అన్నారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వెంటనే స్థానిక విద్యుత్ కార్యాలయంలో లేదా మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకుని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెరుగు సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

## మంచూరియా మాటున మాయాజాలం.. చికెన్ కంటే పిండే అధికం!

**ఫాస్ట్ఫుడ్ సెంటర్లలో కోటింగ్ మోతాదు ఎక్కువ..చికెన్ మోతాదు తక్కువ!**

**వినియోగదారుల జేబులకు చిల్లు..నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

**పరకాల, నేటిధాత్రి:** ఫాస్ట్ఫుడ్ సెంటర్లలో ఎంతో ఇష్టంగా తినే చికెన్ మంచూరియాలో చికెన్ ముక్కల కంటే పిండి కోటింగ్ ఎక్కువగా ఉంటోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటకు ఆకర్షణీయంగా కనిపించే మంచూరియాను కొనుగోలు చేసి తింటే,అందులో చికెన్ పరిమాణం తక్కువగా ఉండి,కోటింగ్ అధికంగా కనిపిస్తోందని వాపోతున్నారు. చికెన్ మంచూరియా పేరుతో డబ్బులు వసూలు చేస్తూ,అందుకు తగిన పరిమాణంలో చికెన్ అందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పట్టణాలు,గ్రామాల్లో ఫాస్ట్ఫుడ్ సెంటర్లు విస్తరిస్తుండటంతో మంచూరియా వంటి చిరుతిండ్లకు ఆదరణ పెరిగింది. అయితే కొన్ని కేంద్రాల్లో ఆహార పదార్థాల నాణ్యత,తయారీలో వినియోగించే పదార్థాలు,చికెన్ పరిమాణంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధిక మొత్తంలో పిండి కోటింగ్ వేసి,మసాలాలతో రుచిని పెంచి విక్రయించడం వల్ల వినియోగదారులు తాము చెల్లించిన డబ్బుకు తగిన ఆహారం పొందలేకపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆహార పదార్థాల కోసం డబ్బులు చెల్లిస్తున్న వినియోగదారులకు తగిన నాణ్యత,పరిమాణం అందించడం వ్యాపారుల బాధ్యత. చికెన్ మంచూరియా విక్రయించే కేంద్రాల్లో ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? ఉపయోగించే చికెన్ నాణ్యమైనదేనా? తయారీ సమయంలో పరిశుభ్రత పాటిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందేలా ఫాస్ట్ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రుచికి,ఆకర్షణీయమైన రూపానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా,ఆహార నాణ్యతకు కూడా వ్యాపారులు పెద్దపీట వేయాలని సూచిస్తున్నారు.

## మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడిగా రాజయ్య ఎన్నిక

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మాదిగ హక్కుల దండోరా సమావేశం హైదరాబాదులో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎలుకటి రాజయ్య మాదిగను మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా సంఘం ఆశయాలు,సిద్ధాంతాలు, మాదిగ హక్కుల సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో పని చేస్తూ, సంఘాన్ని బలోపేతం చేస్తూ, మాదిగ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ, రాష్ట్ర కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం మాదిగ హక్కులు సాధన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు

## యస్ సి వర్గీకరణ తో నేతకానీలకు తీవ్రఅన్యాయం..

**మంగపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర నేతకాని పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగోండ కాంతారావు తెలంగాణ రాష్ట్రంలో యస్ సి వర్గీకరణలో యస్ సి లలో ఉపకులమైన అత్యధిక జనాభ కలిగిన నేతకాని కులానికి తీవ్రమైన అన్యాయం జరిగింది ప్రభుత్వం నేతకాని జాతికి తీవ్ర అన్యాయం చేసింది అని తెలిపారు ముఖ్యంగా విద్యా ఉద్యోగ రంగాలలో మా జాతి విద్యార్థులు పూర్తిగా నష్టపోవటం జరుగుతుంది ఇలానే జరిగితే నేతకాని కులం మనుగడకే ప్రమాదం పొంచి ఉంది రాజకీయ రంగాలలో కూడా రాజకీయ పార్టీలు నిర్లక్ష్యానికిగురి చేయడం జరుగుతుంది రాష్ట్రంలో మాకుల జనాభా ప్రకారం మాకు వర్గీకరణలో న్యాయం చేయాలని ప్రభుత్వానికి తెలుపుతున్నాము ఇప్పటికైనా నేతకాని జాతిలోని విద్యార్థులు మేదావులు ఉద్యోగస్తులు రాజకీయ నాయకులు మహిళలు కులసంఘ నాయకులు బా బా సాహెబ్ అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గంలో పోరాటాలు చేసి మన జాతి హక్కులు కాపాడుకోవలసిన సమయం వచ్చిందని లేని యెడల అన్ని రంగాలలో మనం నష్ట పోతామని మన కుల ఉనికి కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని పటిష్టమైన ఉద్యమ కార్యాచరణ తోనే హక్కులు సాధించ గలమని తెలంగాణ రాష్ట్ర నేతకాని మహర్ పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగోండ కాంతారావు తెలిపారు

## ఏలినో రబీ పంటల పై రైతులకు అవగాహన సదస్సు

**50 మంది రైతులకు భూసార ఆరోగ్య కార్డులు పంపిణీ....**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని వేశాలపల్లి నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో నీటి తక్కువ అవసరమయ్యే స్వల్పకాలిక పంటలను రైతులు ఎంపిక చేసుకొని సాగు చేసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగి భూగర్భ జలాల లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రబీ పంటల సాగు ప్రణాళికను ముందుగానే రూపొందించుకోవాలని తెలిపారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో పెసర, మినుము, కంది, అలసంద, శనగ వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. వేరుశనగ, నువ్వులు, కుసుమ, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి నూనెగింజల పంటలకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. వర్షాధార ప్రాంతాల్లో తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసుకొని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం మాట్లాడుతూ రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటి లభ్యతను బట్టి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. భూసార పరిరక్షణకు సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి నేలలో తేమను కాపాడుకోవాలని తెలిపారు. సాగు ఖర్చులను తగ్గించుకొని అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. డాక్టర్ జి. గణేష్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ఉష్ణోగ్రతల్లో పెరుగుదల చేపల పెరుగుదల, అభివృద్ధిపై చూపే ప్రభావాలను వివరించారు. చేపల పెంపకంలో అనుకూలమైన నీటి నాణ్యతను నిర్వహించడం, శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా మెరుగైన ఉత్పత్తిని సాధించవచ్చని తెలిపారు. వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ భూసార ఆరోగ్య కార్డుల్లో సూచించిన వివరాల ఆధారంగా రైతులు సమతుల్య ఎరువులను వినియోగించాలని సూచించారు. నేల సారాన్ని కాపాడుకుంటూ సాగు ఖర్చులను తగ్గించి, మెరుగైన దిగుబడులు సాధించాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి సతీష్ 50 మంది రైతులకు భూసార ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. రైతులు కార్డుల్లో సూచించిన ఎరువుల సిఫార్సులను పాటిస్తూ భూసార పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, జాతీయ ఆహార భద్రత మిషన్ ప్రతినిధి, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 30న పూజ సామాగ్రి దుకాణం కు వేలంపాట

**ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనగలరు**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 25 26వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో పూజ సామాగ్రి దుకాణం కు వేలంపాట 1 నవంబర్ 26 నుండి వచ్చే సంవత్సరం 10 నెల 2027 వరకు ఒక సంవత్సరం పాటు నిర్వహణ కొరకు ఈనెల 30న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు దేవాలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించబడును కావున ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొని దేవాలయ అభివృద్ధికి సహకరించగలరని వారు కోరారు వేలం పాటలో పాల్గొనే వారు కమిటీకి 5000 రూపాయలు చెల్లించిన వారికి మాత్రమే వేలంపాటలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుంది ఇతరులకు అవకాశం ఇవ్వబడదు హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ కి సంప్రదించాల్సిన మా ఫోన్ నెంబర్స్ 9441670247

## శంషాబాద్లో ఈ నెల 30న ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ రిలీజ్..

**ముఖ్య అతిథులుగా సోనూ సూద్, చంద్రబోస్!**

**రాజేంద్రనగర్, నేటిధాత్రి:** శంషాబాద్లో ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ విడుదలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.. సామాజికవేత్త సిద్ధు రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన 'ఓన సిద్దయ్య' ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ను ఈ నెల 30వ తేదీన శంషాబాద్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్లో అధికారికంగా విడుదల చేయనున్నట్లు సిద్ధు రెడ్డి తెలిపారు.. ఈ

కార్యక్రమానికి సినీ నటుడు సోనూ సూద్, ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్, తెలంగాణ గద్దర్ నరసన్నతో పాటు పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.. సుమారు 3 వేల మంది అభిమానుల సమక్షంలో.. అన్ని అనుమతులు తీసుకుని, ప్రజలకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సిద్ధు రెడ్డి పేర్కొన్నారు.. సుమారు తొమ్మిది నిమిషాల నిడివి కలిగిన ఈ పాట సినిమా కథను తలపించేలా ఉంటుందని ఆయన తెలిపారు.. తన సొంత గడ్డ అయిన శంషాబాద్లో ఈ ఆల్బమ్ సాంగ్ను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. 70ఎంఎంథియేటర్ తరహాలో ప్రదర్శన ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించాలని సిద్ధు రెడ్డి కోరారు..

# మిల్లర్ల ఆవేదన..

# అధికారుల అరాచకం

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## అవినీతి కోరల్లో కస్టం మిల్లింగ్ వ్యవస్థ?

మొదటి పేజీ తరువాయి

### ప్రభుత్వ కఠిన చర్యలు

మిల్లర్ల అసోసియేషన్ వేధింపులపై ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, మరోవైపు ప్రభుత్వం కూడా పౌరసరఫరాల శాఖలో భారీ అవినీతి నెట్‌వర్క్ పై సీఐడీ మరియు ఏసీబీ లతో ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ (డీఎం) ఇళ్లపై ఏసీబీ దాడులు జరగ్గా రూ. 100 కోట్లకు పైగా అక్రమాస్తులు బయటపడటం, మిల్లర్ల నుండి అధికారులుఏ స్థాయిలో వసూళ్లకు పాల్పడుతున్నారో నిరూపించింది. అదే సమయంలో, కొంతమంది మిల్లర్లు సన్న రకం ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లోకి దారి మళ్లించి, ఎఫ్?సీఐ కి తక్కువ రకం బియ్యాన్ని సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై కరీంనగర్, నిజామాబాద్, ములుగు జిల్లాల్లో దాదాపు 14 మంది మిల్లర్లను సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. మిల్లర్ల అసోసియేషన్ అధికారుల అవినీతిపై, అనవసర వేధింపులపై ప్రభుత్వానికి అధికారికంగా ఫిర్యాదులు చేస్తూనే ఉంది. అయితే, వ్యవస్థలో ఉన్న కొందరు మిల్లర్ల అక్రమాలను అడ్డం పెట్టుకుని, క్షేత్రస్థాయి అధికారులు నిబంధనల పేరిట నిజాయితీ గల మిల్లర్లను కూడా వేధించి డబ్బులు లాగడానికి ప్రయత్నిస్తుండటమే ఇక్కడ అసలైన సంక్షోభానికి కారణం.

### గ్రీవెన్స్ సెల్ అవసరం

జిల్లా స్థాయి అధికారుల వేధింపుల నుండి నిజాయితీ గల రైస్ మిల్లర్లను రక్షించడానికి మరి యు పౌరసరఫరాల శాఖలో జవాబుదారీతనం పెంచడానికి ఒక స్వతంత్ర మరియు శక్తివంతమైన గ్రీవెన్స్ సెల్ విధానం అత్యంత ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో లోపాల వల్ల మిల్లర్లు తమ బాధలను చెప్పుకోవడానికి సరైన వేదిక లేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ప్రస్తు తం మిల్లర్లు ఫిర్యాదు చేయాలంటే పౌరసరఫరాల శాఖ కమిషనర్‌కో లేదా మంత్రికో వినతిపత్రాలు ఇచ్చుకోవాలి. దీనివల్ల క్షేత్రస్థాయి అధికారులపై తక్షణ చర్యలు ఉండటం లేదు. గ్రీవెన్స్ సెల్‌పౌరసరఫరాల శాఖ పరిధిలో కాకుండా, ఒక రిటైర్డ్ జడ్జి లేదా సీనియర్ ఐఏఎస్ అధికారి నేతఅత్వంలో ఐటీ మరియు విజిలెన్స్ నిపుణులతో కూడిన స్వతంత్ర విభాగంగా ఉండాలి. వేధింపులకు గురవుతున్న మిల్లర్లు తమ పేర్లను బయటపెట్టకుండా, రహస్యంగా అధికారుల లంచాల డిమాండ్లు, ఆడియో లేదా వీడియో సాక్ష్యాలను అప్‌లోడ్ చేసేలా ఆన్‌లైన్ పోర్టల్ ఉండాలి. పేరు బయటకు వస్తే అధికారులు మిల్లు కోడ్ బ్లాక్ చేస్తారనే భయం దీనివల్ల తొలగిపోతుంది. అధికారులు లంచాల కోసం వాడుకునే ప్రధాన ఆయుధం 'ఆకస్మిక తనిఖీ'. ఈ తనిఖీలు నిర్వహించడానికి కొన్ని నిబంధనలు అమలు చేయాలి. జిల్లా స్థాయి అధికారులు ఏ మిల్లుపైనైనా భౌతిక తనిఖీలు చేపట్టాలంటే గ్రీవెన్స్ సెల్ లేదా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారి నుండి ముందస్తు డిజిటల్ పర్మిషన్ తీసుకోవాలి. తనిఖీకి గల బలమైన కారణాలను రికార్డు చేయాలి. అధికారులు తనిఖీలకు వెళ్లినప్పుడు వారి దుస్తులకు బాడీ కెమెరాలు ఉండాలి. తనిఖీ ప్రక్రియ మొత్తం లైవ్ స్ట్రీమింగ్ లేదారికార్డింగ్ అవ్వాలి. దీనివల్ల మిల్లర్లను ల్యాడ్జీలకు పిలిపించుకుని వేధించడం, బెదిరించడం వంటి చర్యలకు బ్రేక్ పడుతుంది. మిల్లర్ల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును 48 నుండి 72 గంటల్లోగా పరిశీలించి ప్రాథమిక నివేదిక ఇవ్వాలి. ఒకవేళ అధికారి కావాలనే తప్పుడు తనిఖీ నివేదిక ఇచ్చిమిల్లర్‌ను ఆర్థికంగా నష్టపరిచినట్లు గ్రీవెన్స్ సెల్ విచారణలో తేలితే, ఆ నష్టపరిహారాన్ని సదరు అధికారి జీతం నుంచే రికవరీ చేసి మిల్లర్‌కు చెల్లించే చట్టపరమైన అధికారం ఈ సెల్‌కు ఉండాలి. ఒక మిల్లర్ అధికారిపై గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినప్పుడు, సదరు అధికారి కక్షగట్టి మిల్లు పై ఇతర రూపాల్లో (ఉదాహరణకు విద్యుత్ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి ద్వారా) దాడులు చేయించే ప్రమాదం ఉంది. ఫిర్యాదు చేసిన మిల్లర్లకు గ్రీవెన్స్ సెల్ ప్రత్యేక "ప్రొటెక్షన్ స్టేట స్" కల్పించాలి. విచారణ ముగిసే వరకు సదరు మిల్లుపై ఎలాంటి దాడులు లేదా తనిఖీలు జరగ కుండా స్టే ఇచ్చే అధికారం ఉండాలి. ప్రతి జిల్లా అధికారి ఏ రోజు ఏ మిల్లును సందర్శించారు? అక్కడ ఏం తనిఖీ చేశారు? అనే వివరాలను గ్రీవెన్స్ పోర్టల్‌లోని డిజిటల్ లాగ్ బుక్‌లో నమోదు చేయాలి. ఏ అధికారి అయినా ఒకే మిల్లును పదే పదే లక్ష్యంగా చేసుకుంటే సిస్టమ్ ఆటోమేటిక్‌గా 'రెడ్ అలర్ట్' జారీ చేసి ఉన్నతాధికారులను అప్రమత్తం చేస్తుంది. కరీంనగర్ జిల్లాలో జరిగిన ఆత్మహత్య వంటి దారుణాలు పునరావఅతం కాకూడదంటే కేవలం చట్టాలు సరిపోవు. వ్యాపారులకు ధైర్యాన్ని ఇచ్చే, అధికారుల్లో వణుకు పుట్టించే ఇలాంటి ఒక పారదర్శక గ్రీవెన్స్ సెల్ వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

### నిజాయతీ అధికార్ల పరిస్థితి దయనీయం

పౌరసరఫరాల శాఖలో నెలకొన్న ఈ వ్యవస్థీకఅత అవినీతి మధ్య నిజాయతీ గల అధికారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మరియు ఒంటరిపోరాటంగా మారింది. లంచాల గొలుసుకట్టు వ్యవస్థలో భాగం కాకుండా, నిబంధనల ప్రకారం నడుచుకోవాలనుకునే అధికారులు అంతర్గతంగామరియు బహిరంగంగా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అవినీతి నెట్‌వర్క్‌కు లొంగని అధికారులకు ఇచ్చే మొదటి శిక్ష 'బదిలీ'. ఎక్కువ వసూళ్లు జరిగే లూక్రేటివ్? జిల్లాల నుండి వీరినితక్షణమే బదిలీ చేసి, లూప్-లైన్ పోస్టింగులకు లేదా ఎలాంటి ప్రాధాన్యత లేని విభాగాలకు పంపుతారు. ఏటా మూడు నాలుగు సార్లు బదిలీలు చేయడం ద్వారా వారిని మానసికంగా కుంగదీ సే ప్రయత్నం జరుగుతుంది. అవినీతి అధికారులు ఒక ముఠాగా ఏర్పడతారు. కానీ నిజాయితీ గల అధికారి ఒంటరి అవుతారు. కింది స్థాయి సిబ్బంది (నాయబ్ తహసీల్దార్లు, క్లర్కులు, ఆర్ఐ లు) అవినీతి అధికారుల కనుసన్నల్లో పనిచేస్తూ, నిజాయితీ గల అధికారికి ఫైళ్ల కదలికలో గానీ, తనిఖీల్లో గానీ సహకరించరు. శాఖలోని ముఖ్యమైన సమాచారాన్ని వీరికి తెలియకుండా దాచ డం, క్షేత్రస్థాయి నివేదికలను తారుమారు చేయడం ద్వారా వారిని అసమర్థులుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతుంది. అవినీతి కేవలం జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోని కొందరుఉన్నతాధికారుల వరకు విస్తరించి ఉండటం వల్ల, కింది స్థాయి నిజాయితీ అధికారిపై పైనుండి ఒత్తిడి వస్తుంది. సీఎంఆర్ సేకరణ లక్ష్యాలు సకాలంలో పూర్తి కాలేదనే సాకుతో నిజాయితీ గల అధికారులకు మెమోలు జారీ చేయడం, వారి పనితీరును వార్షిక నివేదికల్లో తక్కువ చేసి రాయడం వంటి చర్యలకు పాల్పడతారు. నిజాయితీ గల అధికారులు అక్రమాలకు పాల్పడే పెద్ద మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని చూస్తే, సదరు మిల్లర్లు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తారు. మంత్రులు లేదా అధికార పార్టీ ఎమ్మెల్యేల ద్వారా సదరు అధికారికి ఫోన్ చేయించి, "కేసు నమోదు చేయవద్దు, సీజ్ చేయవద్దు" అని ఒత్తిడి తెస్తారు. వినకపోతే ప్రభుత్వ పెద్దలకు తప్పుడు కంప్లైంట్లు ఇచ్చి సదరు అధికారిపై విచారణలు వేయిస్తారు. నిజాయితీ పరుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయడానికి అవినీతి ముఠాలు ఉపయోగించే చివరి ఆయుధం 'తప్పుడు కేసులు'. తాము లంచాలు ఇవ్వడం లేదు కాబట్టే ఈ అధికారి తమను వేధిస్తున్నాడంటూ అక్రమ మిల్లర్లతోనే సదరు నిజాయితీ అధికారిపై ఏసీబీ కోర్టుల్లోనో లేదా ప్రభుత్వానికో తప్పుడు లంచం ఆరోపణలతో పిటిషన్లు వేయిస్తారు. నిజాయితీగా ఉంటూనే తమపై పడిన నిందలను నిరూపించుకోవడానికి కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. నిజం చెప్పాలంటే ఈ వ్యవస్థలో నిజాయితీగా ఉండటం అనేది ఒక పెద్ద శాపంగా మారింది. అవినీతి మిల్లర్లు, అవినీతి అధికారులు, మరియు రాజకీయ నాయకుల అపవిత్ర బంధం మధ్య నలిగిపోతూ, చాలా మంది నిజాయితీ గల అధికారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. కొందరు తమను తాము కాపాడుకోవడానికి స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) వైపు మొగ్గు చూపుతుండగా, మరికొందరు వ్యవస్థతో పోరాడలేక మౌనంగా ఉండిపోతున్నారు.

### ఎఫ్‌సీఐకి దొడ్డు గ్రేడ్-ఎ బియ్యం!

తెలంగాణ పౌరసరఫరాల శాఖలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా ప్రక్రియలో సన్నరకం బియ్యానికి బదులు దొడ్డురకం గ్రేడ్‌ఏ బియ్యాన్ని ఎఫ్‌సీఐ కి పంపడం వెనుక ఒక పెద్ద దారిమళ్లింపుమరియు వ్యవస్థీకఅత నెట్‌వర్క్ పనిచేస్తుంది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇటీవల సీఐడీ నమోదు చేసిన కేసులు, అరెస్టులను పరిశీలిస్తే ఈ నెట్‌వర్క్ ఏవిధంగా పనిచేస్తున్నదీ అర్థమవుతుంది. ప్రభుత్వం రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇచ్చి సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సన్న బియ్యం ఇవ్వాలని రైస్ మిల్లర్లకు కేటాయిస్తుంది. సన్నరకం ధాన్యానికి బహిరంగ మార్కెట్ లో చాలా ఎక్కువ డిమాండ్ ఉంటుంది. అందువల్ల కొందరు మిల్లర్లు ప్రభుత్వం తమకు ఇచ్చిన సన్న వడ్లను మిల్లింగ్ చేయకుండా, వాటిని ప్రైవేట్ వ్యాపారులకు లేదా మార్కెట్లోకి అధిక ధరలకు అక్రమంగా అమ్ముకుంటారు. సన్న ధాన్యాన్నిఓపెన్ మార్కెట్లో అమ్మేసిన తర్వాత, ప్రభుత్వం నిర్దేశించిన కోటా (సీఎంఆర్) ను ఎఫ్‌సీఐకి అప్పగించాలి. ఇందుకోసం మిల్లర్లు తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంటా రు. పొరుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక లేదా ఒడిశా వంటి ప్రాంతాల) నుండి లే దా రేషన్ బియ్యం రీసైక్లింగ్ ద్వారా లభించే అత్యంత చౌకైన దొడ్డురకం గ్రేడ్-ఏ బియ్యాన్ని క్వింటాళ్ల చొప్పున తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. పౌరసరఫరాల శాఖకు చెందిన ఆన్‌లైన్ ప్రొ క్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓపీఎంఎస్) లో రికార్డులను సక్రమంగా చూపించడానికి అధికారుల సహకారం తీసుకుంటారు. పేపర్లపై తాము సన్న వడ్లనే మిల్లింగ్ చేసినట్లు రికార్డులు సఅష్టిస్తారు. ప్రభుత్వం సన్న రకానికి ఇచ్చే అధిక మిల్లింగ్ చార్జీలు, ఇన్సెంటివ్‌లు మరియు బోనస్‌లను కూడా క్లెయిమ్ చేసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం (ఎఫ్‌సీఐ) నిబంధనల ప్రకారం గ్రేడ్-ఏ బియ్యం పొడవు, వెడల్పు కొలతలపై స్పష్టత ఉంటుంది. ఎఫ్‌సీఐ గోడౌన్లలో ల్యాబ్ పరీక్షల సమ యంలో పట్టుబడకుండా ఉండేందుకు మిల్లర్లు కొన్ని పద్ధతులు పాటిస్తారు. దొడ్డు బియ్యాన్నే మిల్లులలో హై-పాలిషింగ్ చేయడం ద్వారా అవి చూడటానికి తెల్లగా, కొత్త బియ్యంలా మెరుస్తూ ఉండేలా చేస్తారు. కొన్ని సందర్భాల్లో సన్న బియ్యం తవుడు లేదా బ్రోకెన్ రైస్ (నూకలు) కలిపి మేనేజ్ చేస్తారు. నిల్వలు పేరుకుపోయాయని లేదా కేంద్ర లక్ష్యాలు పూర్తి కాలేదనే సాకు చూపి స్తూ, గ్రేడ్-ఏ బియ్యాన్ని కామన్ రకంగా మార్చి ఎఫ్‌సీఐకి పంపేందుకు కొందరు జిల్లా స్థాయి అధికారుల ద్వారా అనుమతులు పొందుతారు. మిల్లుల నుండి లోడ్లు ఎఫ్‌సీఐ గోడౌన్లకు వెళ్ళేట ప్పుడు సివిల్ సప్లైస్ క్వాలిటీ కంట్రోల్ (క్యూసీ) అధికారులు నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చే యాలి. కానీ ముందుగానే కుదిరిన లంచాల ఒప్పందాల (మామూళ్ల దందా) వల్ల, అధికారులు ఆ నాసిరకం దొడ్డు బియ్యం లోడ్లను కూడా "సన్నరకం బియ్యమే" అని ధృవీకరిస్తూ తప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఇటీవల సీఐడీ నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 మిల్లులపై జరిపిన ప్రాథమిక విచారణలోనే వేలాది మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని సన్న రకంగా మార్చి పంపినట్లు తేలింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఇటీవల అక్టోబర్ 2026లో తెలంగాణ నేర పరిశోధన విభాగం (సీఐడీ) జరిపిన మెరుపు దాడులు మరియు ప్రాథమిక విచారణల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ధాన్యాన్ని రీసైక్లింగ్ చే స్తూ, పక్కదారి పట్టించిన వ్యవహారంలో ఖజానాకు సుమారు రూ. 96 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేసింది. ఈ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లో దాదాపు 16 మంది అక్రమ రైస్ మిల్లర్లను అధికారులు అరెస్ట్ చేశారు. నిజామా బాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులు సన్నరకం సీఎంఆర్ కోటా కింద 3,385 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని సరఫరా చేశాయి. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రైతులకు ప్రత్యేకంగా ఇచ్చే బోనస్ నిధులను, మిల్లర్లు తప్పుడు రికార్డులతో క్లెయిమ్ చేసుకోవడం వల్ల కేవలం ఈ కొద్దిపాటి సరఫరా పైనే రూ. 1.69 కోట్ల బోనస్ నిధుల నష్టం జరిగింది. సీఐడీ దర్యాప్తు ప్రకారం, మిల్లింగ్ కోసం కేటాయించిన మరో 45,414 మెట్రిక్ టన్నుల ధాన్యం విచారణ పరిధిలో ఉంది. ఈ ధాన్యానికి సంబంధించిన బోనస్ పరంగా ప్రభుత్వ ఖజానాపై దాదాపు ?242 కోట్ల అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఏర్పడింది. అయితే పౌరసరఫరాల శాఖ సకాలంలో స్పందించి తదుపరి సరఫరాలను నిలిపివేయడంతో ఈ నష్టం తాత్కాలికంగా ఆగిందని సీఐడీ పేర్కొంది. లంచాలు తీసుకునే కొందరు జిల్లా స్థాయి అధికారుల అండతో జరుగుతున్న ఈ "సన్నరకం – దొడ్డురకం" మార్పిడి స్కామ్ వల్ల, ఒకవైపు నిజాయితీ గల మిల్లర్లు వేధింపులకు గురవుతుండగా, మరోవైపు ప్రభుత్వ ఖజానా వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నష్టపోతోంది.

### ప్రభుత్వ రికవరీ చర్యలు

సన్నరకం ధాన్యం దారిమళ్లింపు మరియు సీఎంఆర్ కుంభకోణం వెలుగుచూసిన తర్వాత, తెలంగాణ ప్రభుత్వం మరియు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు అక్రమార్కులపై కఠినమైన చట్టపరమైన, ఆర్థికపరమైన చర్యలకు ఉపక్రమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన సీఐడీ , విజిలెన్స్ బఅందాలు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ప్రభుత్వ నిధులను మరియు ధాన్యాన్ని పక్కదారి పట్టించిన మిల్లర్ల నుండి నష్టాన్ని భర్తీ చేయడానికి రెవెన్యూ రికవరీ (ఆర్‌ఆర్) చట్టం కింద చర్యలు ప్రారంభించారు. అక్రమాలకు పాల్పడినట్లు తేలిన 16 మిల్లులతో పాటు (ఉదాహరణకు రూ. 19.59 కోట్ల విలువైన 8,755 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం చేసిన శ్రీ లక్ష్మీనారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ వంటివి) నిబంధనలు ఉల్లంఘించిన మరికొన్ని మిల్లులను అధికారులు సీజ్ చేశారు. నిందితులైన మిల్లర్ల వ్యక్తిగత, వ్యాపార బ్యాంక్ ఖాతాలను తక్షణమే స్తంభించేలా ఆదేశాలు జారీ చేశారు, తద్వారా వారు నగదును విదేశాలకు లేదా ఇతర ఖాతాలకు మళ్లించకుండా అడ్డుకట్ట వేశారు.న నష్టం రికవరీ కోసం సదరుమిల్లర్ల స్థిరాస్తులను (భూములు, భవనాలు) జప్తు చేసే ప్రక్రియను రెవెన్యూ అధికారుల సమన్వయంతో ప్రారంభించారు. కేవలం బియ్యాన్ని రికవరీ చేయడమే కాకుండా, ప్రభుత్వానికి కలిగించిన నష్టానికి గాను భారీగా జరిమానాలు విధిస్తున్నారు. పక్కదారి పట్టిన ప్రతి క్వింటాల్ సన్న ధాన్యానికి గాను ప్రస్తుత మార్కెట్ ధరతో పాటు, దానికి అదనంగా 25% నుండి 100% వరకు పెనాల్టీ కలిపి మిల్లర్ల నుండి వసూలు చేయాలని నిర్ణయించారు. అక్రమంగా క్లెయిమ్ చేసిన రూ. 1.69 కోట్ల బోనస్ నిధులను రికవరీ చేయడంతో పాటు, సదరు మిల్లులకు ప్రభుత్వం నుండి రావాల్సిన పాత మిల్లింగ్ ఛార్జీల బకాయిలను పూర్తిగా నిలిపివేశారు. నిందితులుగా తేలిన మిల్లుల 'ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్' కోడ్‌లను శాశ్వతంగా బ్లాక్ చేశారు. దీనివల్ల భవిష్యత్తులో వా రు ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటి ధాన్యం సేకరణ లేదా మిల్లింగ్ టెండర్లలో పాల్గొనడానికి వీలుండదు. పౌరసరఫరాల శాఖ మరియు మార్కెటింగ్ శాఖల ద్వారా సదరు మిల్లులకు ఇచ్చిన వ్యాపార లైసెన్సులను రద్దు చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. సీఐడీ ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లో 3 ప్రధాన క్రిమినల్ కేసులు నమోదు చేసి 14 నుండి 16 మంది మిల్లర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించింది. వీరిపై ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయడం, తప్పుడు రికార్డుల సృష్టి, మరియు నేరపూరిత కుట్ర వంటి కఠినమైన సెక్షన్ల కింద కేసులు పెట్టారు.

### సహకరించిన అధికార్లపై చర్యలు

తనిఖీల పేరిట వచ్చి మిల్లర్ల వద్ద ల్యాడ్జీలలో బస చేసి, విందులు ఆరగించి అక్రమాలకు సహకరించిన విజిలెన్స్, సివిల్ సప్లైస్ అధికారుల పాత్రపై కూడా సఐడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. త్వరలోనే కొంతమంది జిల్లా స్థాయి పౌరసరఫరా అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ చర్యల ద్వారా ప్రభుత్వం ఒకవైపు అ క్రమాలకు పాల్పడే మిల్లర్లను, వారికి సహకరించే అవినీతి అధికారులను వదిలిపెట్టబోమని స్పష్టం చేస్తోంది. అదే సమయంలో, ఈ ఉక్కుపాదం నిజాయితీగా ఉండే మిల్లర్లకు వేధింపులుగా మారకుండా పారదర్శకమైన డిజిటల్ తనిఖీ విధానాలే శరణ్యం. ఇందులో భాగంగానే ధాన్యం సేకరణ, కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియలో క్షేత్రస్థాయి అధికారుల అవినీతికి అడ్డుకట్ట వేయడానికి మరియు నిజాయితీ గల మిల్లర్లపై వేధింపులను తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫ రాల శాఖలో కీలకమైన డిజిటల్ మరియు సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

TQRCG

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999